Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 159 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 17-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియెజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

## హరీష్ రావుకు మంత్రి దామోదర రాజనర్సింహ కౌంటర్



**హైదరాబాద్:** మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం అంటే పేపర్ల మీద జీవోలు ఇవ్వడం కాదని మాజీ మంత్రి హరీష్ రావుకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. కాలేజీకి బిల్డింగ్‌లు ఉండాలి, ఎంబిబిఎస్ సీట్లకు అనుగుణంగా హాస్పిటల్ ఉండాలి.. ఫాకల్టీ, హాస్పిటల్‌లో, కాలేజీలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి.. విద్యార్థులకు హాస్టల్స్ ఉండాలి. ఇలా

మిగతా 2లో

## బనకచర్లపై నిర్ణయం తీసుకోలేదు



**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఎ టువంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అ ధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుపై సమర్పించిన ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ (పీఎఫ్ఆర్)ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కా ర్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బనకచర్లపై తెలంగాణ నుంచి లేవనెత్తిన అంశంపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఒక నివేదిక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు

మిగతా 2లో

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ



**న్యూఢిల్లీ :** సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వనీయ దేశమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం అని అన్నారు. సైప్రస్ దేశం నుంచి ప్రధాని మీడియాతో మాట్లాడుతూ..సైప్రస్ కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవిఅవకాశం రావడంపై భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో యూరోపియన్ మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని, భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్ యూరోపియన్ యూనియన్ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైప్రస్ పర్యటన సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం అని మోడీ చెప్పారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన ద్వైపాక్షిక సంబంధాలకు పునాది అని భారత్- సైప్రస్ సంబంధాలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటాయని మోడీ పేర్కొన్నారు.

# త్వరలోనే పల్లెపోరు



**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రులను ఆదేశించినట్టుగా తెలిసింది. స్థానిక సంస్థలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో కేడర్‌ను ఆ ఎన్నికలకు సన్నద్ధం చేయాలని ఆయన మంత్రులతో పేర్కొన్నట్టుగా సమాచారం. మంత్రులు, జిల్లాల ఇంచార్జ్‌లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు కేడర్‌ను సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించినట్టుగా తెలిసింది. రైతుల అకౌంట్లలో రైతు భరోసా జమ కాగానే ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించినట్టు సమాచారం. దీంతోపాటు మంత్రులు ఏదీ పడితే అది మాట్లాడవద్దని, వివాదాస్పదం కావొద్దని సిఎం రేవంత్ మంత్రులకు సూచించినట్టుగా తెలిసింది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అం శాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్టుగా తెలిసింది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, రైతు భరోసా వంటి అంశాలపై చర్చించినట్టుగా సమాచారం.

- స్థానిక సమరానికి క్యాడర్‌ను సన్నద్ధం చేయాలి
- జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు స్థానికనేతలతో సమన్వయంచేసుకోవాలి
- మంత్రులతో జరిగిన సమావేశంలోసిఎం రేవంత్
- ఏది పడితే అది మాట్లాడి వివాదాస్పదం కావొద్దు మంత్రులకు ముఖ్యమంత్రి సూచన

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 34 ప్రభుత్వ వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళికను తక్షణం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రతీ వైద్య కళాశాల పరిస్థితిని సమీక్షించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఆ కమిటీ ప్రతి కళాశాలను ప్రత్యక్షంగా సందర్శించి, సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) లేవనెత్తిన సమస్యలపై ముఖ్యమంత్రి తాజాగా తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగాముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉద్యోగ నియామకాలు, బోధన సిబ్బంది ప్రమోషన్లు, అనుబంధ ఆసుపత్రుల్లో పడకల పెంపు, అవసరమైన వైద్య పరికరాల సమకూర్పు, ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో ఎలాంటి జాప్యం చేయదని, అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేస్తామని చెప్పారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల విషయాలు ఉంటే వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. వాటిని

మిగతా 2లో



## ఇజ్రాయెల్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ దాడి

- భీకరస్థాయిలో ఇజ్రాయెల్ దాడులు అణుకేంద్రాలు, చమురు క్షేత్రాలే
- టార్గెట్ బంకర్‌లో తలదాచుకున్న ఇరాన్ సుప్రీం ఖమేనీ ఎన్‌పిటి నుంచి వైదొలుగుతామని ఇరాన్ ప్రకటన మాపై ఇజ్రాయెల్ అణుదాడి చేస్తే పాక్ ప్రతీకార దాడి చేస్తుందన్న ఇరాన్ నేతలు ఖండించిన పాకిస్తాన్
- టెహ్రాన్ నుంచి ఖోమ్ నగరానికి భారతీయ విద్యార్థుల తరలింపు

**టెల్అవీవ్:** ఇరాన్‌లోని అత్యంత కీలక స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు సాగుతున్నాయి. టెహ్రాన్ అగ్నిగుండంగా మారింది. సోమవారం కూడా ఇరాన్‌లోని అణు కేంద్రాలు, చమురు క్షేత్రాలను లక్షంగా చేసుకుని తాము క్షిపణి దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) ప్రకటించింది. ఇరాన్ లోని సైనిక కేంద్రాలు, అణు కేంద్రాలు లక్షంగా చేసుకుని దాడులు సాగిస్తామని , దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతాలలో ఉండే పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఇజ్రాయెల్ ముందస్తు హెచ్చరికలు వెలువరించింది. ఇప్పటికే 210 ప్రాంతాలను ఎంచుకుని దాడులు జరిపినట్లు ఇరాన్ ప్రతిఘటన నామమాత్రంగానే ఉన్నట్లు అధికారికంగా తెలిపారు ఇక దాడులతో ఇరాన్ అగ్రశ్రేణి నాయకత్వంలో కలవరం చెలరేగింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆగకుండా భీకర రీతిలో టెహ్రాన్, ఇతర ప్రాంతాల్లో ఇజ్రాయెల్ క్షిపణి దాడులు

మిగతా 2లో

## అవినీతి ఎక్కడుందో చెప్పాలి

- ఎసిబి అధికారులనే నిలదీశా
- ఒకే ప్రశ్నను తిప్పితిప్పి అడిగారు
- ఇదో లొట్టపీసు కేసు.. రేవంత్‌రెడ్డి
- ఓ లొట్టపీసు సిఎం మమ్మల్ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందంపొందాలని సిఎం ప్రయత్నం
- తెలంగాణ ప్రతిష్ఠ పెంచాను
- తప్ప తప్పు చేయలేదు ఈకార్
- కేసులో విచారణ అనంతరం కెటిఆర్



2లో

## పోలవరంలో మార్పులు.. తెలంగాణకు శాపాలు

- టిఒఆర్ మార్పులను కేంద్రం తిరస్కరించాలి
- ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
- ఎలాంటి అనుమతులు లేకుండా కృష్ణా, గోదావరిలపై ప్రాజెక్టుల నిర్మాణం ఈ అక్రమప్రాజెక్టులను తక్షణమే అడ్డుకోండి
- కేంద్ర పర్యావరణశాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి లేఖ



**హైదరాబాద్ :** పోలవరం ప్రా జె క్టుకు సంబంధించిన టి.ఓ.ఆర్ మార్పులను కేంద్రప్రభుత్వం తిరస్కరించాలని రాష్ట్ర శాఖమంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం కేంద్ర పర్యవరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యా దవ్‌కు బహిరంగ లేఖ రాశారు. ఎపి ప్రభుత్వం పర్యావరణ అనుమతులతో పాటు ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నదని, ఇది ముమ్మాటికి తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఎపి ప్రభుత్వం గోదావరి, కృష్ణా పరివాహక

మిగితా 2లో

## సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేం : సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ:** సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేమని పోలీసులకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సివిల్ దుస్తుల్లో వచ్చి కారు డ్రైవర్‌పై కాల్పులు జరపడంపై నమోదైన కేసులో విచారణ కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈమేరకు 9 మంది పంజాబ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. పోలీసులపై సాక్షాలను ధ్వంసం

మిగితా 2లో

# త్వరలోనే పల్లెపోరు

పరిష్కరించేందుకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, సంబంధిత అధికారులతో సంప్రదిస్తామన్నారు. ఇదే సందర్భంలో నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఓ ఆప్షనల్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. జపాన్‌లో నర్సింగ్ సిబ్బందికి భారీగా డిమాండ్ ఉందని, దీనికి జపాన్ ప్రభుత్వం నుంచి మద్దతు లభించనుందని తెలిపారు.ఇక ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల పని సమయాల పర్యవేక్షణకు ప్రత్యేక యాప్ వినియోగంపై అధ్యయనం చేయాలన్నారు. విద్యా, వైద్య రంగాలు రాష్ట్రాభివృద్ధికి కీలకమైనవని గుర్తుచేసిన సీఎం, ప్రతి నెల మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రైతు నేస్తం" కార్యక్రమంలో రైతుల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ ఎంతో హృదయపూర్వకంగా మాట్లాడారు. రైతుల ఆశీర్వాదం లేకుండా ఎవ్వరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని సీఎం అన్నారు.ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతుల మద్దతే కీలకం అని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. గతంలో పదవులు అనుభవించిన వారు పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు ఏమీ చేయకుండా, ఇప్పుడు వీధివీధి నాటకాలు వేస్తున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను దిగజార్చి వదిలేసినారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో వారు సృష్టించిన విధ్వంసం వందేళ్లకైనా కోలుకోవడం కష్టం అని అన్నారు. అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించి ప్రజలను మభ్యపెట్టారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణ మాఫీ చేయలేని దౌర్భాగ్య స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని విమర్శించారు.

గత ప్రభుత్వం "వరి వేస్తే ఉరే" అని బెదిరించిందిబీ కానీ "వరి వేసుకోండి, చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం" అని హామీ ఇచ్చిన ప్రజల ప్రభుత్వం మనది అని అన్నారు. పేదలకు సన్న బియ్యం అందించేందుకు, రైతులను సన్న బియ్యం పండించమని ప్రోత్సహించాము. రూ.500 బోనస్ ప్రకటించి, రాష్ట్రంలో 60 శాతం సన్న బియ్యం పండించగలిగాము. ఇది పేదలకు బియ్యం లభ్యతకు దోహదపడిందన్నారు.

ఈ విధంగా తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని.. రైతుల కళ్లలో ఆనందాన్ని చూడటం ముఖ్యమంత్రిగా తనకు అత్యంత సంతృప్తికరమైన విషయమని ఆయన అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంపై రూ. 8 లక్షల 20 వేల కోట్ల అప్పు మోపారని, దీనివల్ల నడుం వంగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాళ్ళు ఇప్పుడు మనల్ని విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒక్కొక్కటిగా అన్ని సవాళ్లను అధిగమిస్తూ, రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.

**9 రోజుల్లో 9 వేల కోట్లు – రైతు భరోసా విజయవంతం**

ఇన్ని కష్టాలు ఉన్నా, కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతులకు అందించే విధంగా "రైతు భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించాం. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని విశ్వాసం. గత 18 నెలల్లోనే రైతుల కోసం రూ. లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం ఇదేనని గర్వంగా చెప్పారు.

**గ్రామ సభలు – ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ**

గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే స్థితికి తీసుకొచ్చాం. ప్రతిపక్షాలు మాత్రం చావులను రాజకీయానికి వాడుకుంటూ అధికారంలోకి రావాలనే దురాలోచనతో ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు.

"కొంత కాలమైనా సమయం ఇవ్వరా? సరిదిద్దుకునే అవకాశం ఇవ్వరా?" అని ప్రజలకు, విపక్షాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొచ్చుకెళ్లి ఫోన్ ట్యాపింగ్ వరకు చేసిన దుర్వినియోగాన్ని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించామని అన్నారు.

**ఉద్యోగ నియామకాలలో వేగం – రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు**

ఏడాదిలో 60,000 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసిన ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. "మీ భవిష్యత్ బాగుంటేనే మాకు ఆనందం. ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడమే మా కర్తవ్యం" అని అన్నారు. రైతులకు సోలార్ పంపుసెట్లు, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై అవగాహన కల్పించేలా కలెక్టర్లకు సీఎం ఈ వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రైతులు పంట మార్పిడి చేయాలని సూచించారు. భూమి రైతుకు ఆత్మగౌరవం, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఎవరు ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా వచ్చే పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుందని ధైర్యంగా చెప్పారు. చివరగా రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వారు ఇప్పుడు సిగ్గు లేకుండా మనల్ని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బనకచర్లపై నిర్ణయం తీసుకోలేదు

ఇచ్చిందని తెలిపారు. జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న మార్గదర్శకాలు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుందని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. అయితే కొంతమంది దుందుడుకు విధానంతో కేంద్రమంత్రులు ఏం చేస్తున్నారంటూ బీజేపీపై విమర్శలు చేయడం సమంజసం కాదని తెలిపారు. ఇప్పటివరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎటువంటి సమాచార మార్పిడి జరగలేదని, ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ –రెండు తెలుగు రాష్ట్రాల్లో గుణాత్మక మార్పు వచ్చిందని చెబుతూ భేషజాలు లేవు, బేసిన్ల గొడవ లేదు, అపోహలు లేవు, వివాదాలు అక్కర్లేదు, వివాదాలే కావాలంటే మరో తరానికి కూడా మనం నీళ్లు ఇవ్వలేము' అని అన్న సంగతిని గుర్తు చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ నుంచి మూడు టీఎంసీల నీరు తన్నుకుపోతున్న సమయంలో కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉండి స్పందించలేదని అన్నారు. కాళేశ్వరం విషయంలో అప్పుడు, ఇప్పుడూ బీజేపీ ఒకే మాట చెబుతోందని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దోపిడీ జరిగిందని, ఆర్థికంగా, సాంకేతికంగా ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాల పరంగా అనేక అనుమానాలు ఉన్నాయని తెలంగాణ ఇరిగేషన్ రంగానికి చెందిన నిపుణులు అప్పుడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తు కోరాం, ఇప్పుడు కూడా అదే డిమాండ్ చేస్తున్నామని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

**42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**

గడచిన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయి చాలా ఆలస్యం అయ్యిందని తక్షణమే ఎన్నికల నోటిఫకేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. తెలంగాణలో పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నేపథ్యంలో ప్రజాస్వామ్యస్ఫూర్తికి అనుగుణంగా ఈ ఎన్నికలను నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోందని అన్నారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ముందుగానే ప్రకటించి, పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సరైన అవగాహనతో ఎన్నికల్లో పాల్గొనేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి స్వతంత్రంగా, సంపూర్ణంగా పాల్గొని అన్ని స్థానాల్లో కూడా పోటీ చేస్తుందని పునరుద్ఘాటించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన యువతను స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశాం**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిగి దోషులకు శిక్షపడేలా సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ బీజేపీ తరఫున రాష్ట్రహైకోర్టులో పిటిషన్ వేశామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా హైకోర్టు తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రజావ్యతిరేక చర్యలపై సీబీఐ విచారణ జరపాలని సుద్దపూసలా మాట్లాడుతూ ఉత్తరం రాసిందని గుర్తు చేస్తూ మరి ఇప్పుడు ఆ మాటలు ఎటుపోయాయని కేంద్రమంత్రి ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదని నిలదీశారు.

గత ప్రభుత్వం హైకోర్టుకు సూచించినట్లు న్యాయవాదుల ఫోన్లు, అనేక మంది వ్యాపారస్తులు, సినిమా నటులు, ఇతర ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. చివరకు నాతో పాటు బీజేపీ ఆఫీసులో పనిచేసే సిబ్బంది, బీజేపీ నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో పేర్కొందని అన్నారు. ఈ పరిస్థితిలో వాస్తవాలను విచారించేందుకు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని హైకోర్టును ఆశ్రయించామని వివరించారు.

**కేంద్ర జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి**

కేంద్ర ప్రభుత్వం 16 ఏళ్ల తర్వాత చేపట్టనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవుతుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. జనగణన కోసం 34 లక్షల గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్ష మంది సిబ్బంది పనిచేస్తారని చెప్పారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ విధానంలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి వివరాలు భద్రంగా ఉండేలా అనువైన యాప్ రూపకల్పన జరుగుతోందని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి బీసీ జనాభా లెక్కల సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతోందని చెప్పారు.

# అవినీతి ఎక్కడుందో చెప్పాలి

**హైదరాబాద్ :** తెలంగాణ ప్ర తిష్టను ఆకాశమంత ఎత్తుకు తీసుకుపోయే ప ని చేశానే కానీ తాను ఎలాంటి తప్పు చేయలేద ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అ న్నారు. నాలుగు గోడల మధ్య కాదు..నాలుగు కోట్ల మంది ముందు ఫార్ములా ఈ రేసు గు రించి అసెంబ్లీలో చర్చిద్దామంటే రేవంత్ రెడ్డి పారిపోయారని విమర్శించారు. రూ.50 లక్ష ల డబ్బుల బ్యాగుతో అడ్డంగా దొరికి నెల రో జులు జైల్లో ఉన్న రేవంత్ రెడ్డి, తమను కూడా ఏదో ఒక కేసులో ఇరికించి జైలుకు పంపాలన్న శాడిస్ట్ ఆలోచనతో ఉన్నాడని కెటిఆర్ ఆరోపించారు.

అందులో భాగంగానే తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను, మాజీ మంత్రి హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ ముందుకు, తనను ఎసిబి విచారణకు పిలుస్తున్నాడని చెప్పారు. ఇవన్నీ లొట్టపీసు కేసులు అని, రేవంత్ రెడ్డి ఓ లొట్ట పీసు ముఖ్యమంత్రి అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో సోమవారం కెటిఆర్ అవినీతి నిరోధక శాఖ(ఎసిబి) విచారణ కాగా, ఆయనను సుమారు 8 గంటలపాటు ఎసిబి ప్రశ్నించింది. అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని ఎసిబి అధికారులు కెటిఆర్‌కు తెలిపారు. విచారణ ముగిసిన తర్వాత కెటిఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ బిఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీష్‌రావు, ఇతర నాయకులతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. ఎసిబి విచారణలో ఉదయం నుంచీ ఒకటే ప్రశ్న తిప్పి తిప్పి అడిగారని మండిపడ్డారు. అసలు ఈ కేసులో అవినీతి ఎక్కడ ఉందని ఎసిబి అధికారులనే తానే ప్రశ్నించినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి జైలుకెళ్లినందుకు, తమల్నీ కూడా జైల్లో పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు.

తమను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. తనను అరెస్ట్ చేస్తే చేసుకోండని ఎసిబి అధికారులకు చెప్పానని, అదే చేసి ఉంటే జైల్లో విశ్రాంతి తీసుకుంటానని తెలిపారు. ఇలా తనపై వందల కొద్దీ కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా భయపడేది లేదని కెటిఆర్ తేల్చి చెప్పారు.

దేశంలో ఏ రాజకీయ నాయకుడు సాహసించని లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని తానంటే రావడానికి రేవంత్ రెడ్డికి ధైర్యం లేదని కెటిఆర్ ఎద్దేవా చేశారు. మొదటి సంవత్సరం ఫార్ములా రేసు విజయవంతం కావడంతో రెండవ సంవత్సరం కూడా ఎలాగైనా హైదరాబాద్‌లోనే నిర్వహించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగానే నిర్వహణ సంస్థ బ్యాంకు ఖాతాకు డబ్బులు పంపించిన విషయాన్ని ఎసిబి అధికారులకు వివరించానని తెలిపారు.

ఇందులో అవినీతి ఎక్కడ ఉందని తాను అధికారులను ప్రశ్నిస్తే వారి దగ్గరి నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. అసలు కరప్షనే జరగని ఓ తుపేల్ కేసులో ఎసిబిని ఇన్వాల్వ్ చేయడాన్ని తన 26 సంవత్సరాల కెరీర్‌లో చూడనే లేదని మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి రాసిచ్చిన పనికిమాలిన ప్రశ్నలనే పొద్దుటి నుంచి అటుతిప్పి ఇటు తిప్పి ఎసిబి అధికారులు అడిగారని చెప్పారు. ఒకవేళ ప్రభుత్వ పెద్దల నుంచి అరెస్ట్ చెయ్యాలని ఒత్తిడి ఉంటే బేషుగ్గా చేసుకోవచ్చని అధికారులకు చెప్పానని తేల్చిచెప్పారు. అవసరమైతే తెలంగాణ కోసం మరోసారి జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడేవారు బిఆర్ఎస్‌లో ఎవరూ లేరని అన్నారు.

**నోటీసులు రావడం పాత చింతకాయ పచ్చడిలా మారింది**

కాంగ్రెస్ నేతలకు పరిపాలన చేతకాదు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేదని కెటిఆర్ పేర్కొన్నారు. దద్దమ్మ రాజకీయాలతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అక్రమ కేసుల్లో తమకు నోటీసులు రావడం పాత చింతకాయ పచ్చడిలా మారిందని అన్నారు. బిఆర్ఎస్ కేడర్ వీటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. పెడితే ఒక 15 రోజులు తనను జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందడం తప్ప ఇంకేం చేయలేదని తేల్చిచెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయి ఉండి జై తెలంగాణ అనకపోతే, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజు కించపరిస్తే, తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రం అని అంటే, ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు..దొంగను చూసినట్టు చూస్తున్నారంటే బరాబర్ రేవంత్ రెడ్డిని హౌలా అనే అంటామని కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**కాళేశ్వరం గొప్పదనాన్ని ప్రజలకు తెలియచేయడానికి కార్యక్రమాలు**

2019 జూన్ 21 నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ఆరు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కాళేశ్వరం గొప్పదనాన్ని ప్రజలకు తెలియచేయడానికి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని కెటిఆర్ పిలుపునిచ్చారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిగీసి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఫుట్‌బాల్ ఆడి చిత్తుచిత్తుగా ఓడించడం మీద బిఆర్ఎస్ నాయకులు దృష్టి పెట్టాలని అన్నారు. పొద్దుటి నుంచి ఓపికగా తనకోసం ఎదురు చూసిన ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, పార్టీ కార్యకర్తలు,నాయకులకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

**జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదు: కెటిఆర్**

తనకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ఎసిబి విచారణకు వెళ్లే ముందు మాజీ మంత్రి హరీష్‌రావు, బిఆర్ఎస్ నేతలతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కెసిఆర్, హరీష్‌రావును కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టి రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. ఇప్పటికే మూడుసార్లు పిలిచారని, 30 సార్లు పిలిచినా విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. తనను అరెస్టు కూడా చేయవచ్చని, అయితే తెలంగాణ కోసం గతంలోనే జైలుకు వెళ్లి వచ్చానని వ్యాఖ్యానించారు. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఒక్కసారి కాదు వందసార్లయినా జైలుకు వెళ్తానని పేర్కొన్నారు. కానీ కెసిఆర్ లక్షల సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు ఉందా..? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫార్ములా –ఈ కార్ రేసులో ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డిపైన కూడా ఎసిబి కేసులు ఉన్నాయని, లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధమా..? అని కెటిఆర్ మరోసారి సిఎంకు సవాల్ విసిరారు. అక్రమ కేసులకు భయపడం అని, అరెస్ట్ చేసినా వెనక్కు తగ్గం అని స్పష్టం చేశారు. జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**18 నెలల్లో కెటిఆర్‌పై 14 కేసులు పెట్టారు: హరీష్‌రావు ధ్వజం**

సిఎం రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కెటిఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు ఆరోపించారు. 18 నెలల రేవంత్‌రెడ్డి పాలనలో కెటిఆర్‌పై 14 కేసులు పెట్టారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా రేవంత్ రెడ్డి నెరవేర్చలేదని పేర్కొన్నారు. మాట తప్పినందుకు రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలని అన్నారు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి మాట తప్పిన రేవంత్‌రెడ్డి ఏం చేయాలని ప్రశ్నించారు. భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఈ ఫార్ములా రేసింగ్ కోసం పోటీపడుతుంటే కెటిఆర్ తన శక్తి యుక్తులను ఉపయోగించి ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా హైదరాబాద్‌కు ఫార్ములా ఈ రేసును తీసుకువచ్చారని తెలిపారు.

# హరీష్ రావుకు మంత్రి దామోదర రాజనర్సింహ కౌంటర్

అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తేనే కాలేజీ ఏర్పాటు చేసినట్టు అని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం గాల్లో మేడలు, కాగితాలపై కాలేజీలను చూపించి, వైద్య విద్యను గత ప్రభుత్వం నాసిరకంగా మార్చిందని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా, ఫాకల్టీని నియమించకుండా, బిల్డింగులు కట్టకుండా, మౌలిక వసతులు కల్పించకుండా మెడికోల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టారని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు కాలేజీలకు ఎన్ఎంసీ నోటీసులు రాగానే దొంగ ఏడుపులు ఏడుస్తూ, పిల్లలను తల్లిదండ్రులను భయాందోళనకు గురిచేసేలా ట్వీట్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో నోటీసులే రానట్టుగా, నోటీసులు రావడం ఇదే మొదటిసారి అన్నట్టుగా వ్యవహరిస్తూ హరీశ్‌రావు మరోసారి తన గోబెల్స్ మనస్తత్వాన్ని చాటుకున్నారని మంత్రి దామోదర విమర్శించారు.

మీరు నాశనం చేసిన ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థను మేము గాడిలో పెడుతున్నామని హరీష్‌రావును ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఏడాదిన్నరలో ఆరోగ్యశాఖలో 8 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని, ప్రతి కాలేజీకి, హాస్పిటల్‌కు బిల్డింగులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఫాకల్టీని నియమిస్తున్నామని, మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకెళ్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి కాలేజీని కాపాడుకుంటామని, ఒక్క సీటు కూడా పోకుండా చర్యలు తీసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిది అని మంత్రి విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

# ఇజ్రాయెల్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ దాడి

సాగుతున్నాయి. ఈ పరిణామంతో భద్రత అధికారుల హెచ్చరికలతో ఇరాన్ సుప్రీం నేత అయాతుల్లా ఖమేనీని అత్యంత సురక్షిత ప్రాంతానికి తరలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, క్షిపణి నిరోధక వ్యవస్థలతో కంచుకోటగా ఉండే ఓ ప్రాంతంలోని ఓ రహస్య బంకర్‌లోకి ఆయనను తరలించారు. ఖమేనీ ఇప్పుడు కుటుంబంతో పాటు ఈశాన్య టెహ్రాన్‌లోని బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు వెల్లడైంది. ఖమేనీ ఇతర అగ్రనేతలు లక్షంగా ఇజ్రాయెల్ సేనలు అర్ధరాత్రి తరువాత వారి నివాసాలపై దాడులకు దిగాయి. ఇవి రాత్రి అంతా కొనసాగాయి. ఈలోగానే అగ్రనేతలు రహస్య మార్గాల ద్వా రా బంకర్లలోకి వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపా యి. ఇరాన్ అధ్యక్షుడు నివాసం ఉండే మోనిరియో ప్రాంతంలో ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. దీనితో ఇక్కడ భయానక పరిస్థితి నెలకొంది. తమ వేగు సంస్థల కీలక సమాచారంతో ఇరాన్‌కు భారీ నష్టం కల్గించేలా ఇజ్రాయెల్ దాడులకు దిగుతోంది.

ఈ క్రమంలోనే ఇరాన్‌కు చెందిన ప్రముఖ అణుశాస్త్రవేత్తలు, సైనిక ఉన్నతాధికారులు ప్రాణాలు పొయ్యాయి. మరో వైపు తమ ఆపరేషన్ రైజింగ్‌లో భాగంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులలో పౌర నివాసిత ప్రాంతాలు కూడా ధ్వంసం అయ్యాయి. టెహ్రాన్ ఇతర ప్రధాన నగరాలు ఇప్పుడు శిథిలావస్థలో ఉన్న పలు భవనాలతో ఉంది. ఇజ్రాయెల్ దాడులలో ఇప్పటికే ఇరాన్ సైనిక దళాల పర్యవేక్షకుడు మహమ్మద్ బాఘేరి, రెవల్యూషనరీ గార్డ్ అధిపతి మేజర్ జనరల్ హుస్సేన్ ఫలామీ, ఇంటలిజెన్స్ చీఫ్ కూడా బలి అయ్యారు. ఇజ్రాయెల్ తమ దాడుల తొలిదశలోనే ఖమేనీని అంతమొందించాలని నిర్ణయించింది. దీనికి ట్రంప్ అంగీకరించలేదు. అణు కార్యక్రమాల నిలిపివేతకు ఇరాన్‌కు ఓసారి చివరి అవకాశం ఇవ్వాలని అత్యంత పకడ్బందీగా ఖమేనీ నివాసం పరిసరాల్లో దాడులు సాగించారు.

అయితే ఈ దాడులకు ముందే ఖమేనీ తమ పరివారంతో రహస్య కందకానికి తరలివెళ్లినట్లు తెలిసింది. కాగా ఇరాన్ సోమవారం తెల్లవారుజామున ఎదురుదాడులకు దిగింది. ఈ క్షిపణిదాడులలో ఐదుగురు చనిపోయారు. గగనతల దాడులలో తమదే ఆధిక్యత అని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ జరిపిన దాడులలో టెల్ అవీవ్‌లోని అమెరికా ఎంబసీ సమీపం లో క్షిపణి వచ్చి పడింది. ఈ ఘటనలో భవనానికి కొంత మేర పగుళ్లు ఏర్పడ్డాయి,. ఎటువంటి ప్రాణనష్టం కలుగలేదని అమెరికా రాయబారి మైక్ హకబీ తెలిపారు.ఇరాన్ అధికారిక టీవీ స్టూడియో ధ్వంసం ఇజ్రాయెల్ క్షిపణి దాడులలో టెహ్రాన్‌లోని ఇరాన్‌కు చెందిన అధికారిక టీవీ వార్తా సంస్థ కార్యాలయం దెబ్బతింది. కార్యాలయంలోపల ప్రసారాలు సాగుతున్నప్పుడే కాంపౌండ్‌లో క్షిపణి వచ్చి పడింది. వార్తలు విశ్లేసిస్తున్న యాంకర్ సహర్ ఇమామీ లేచి బయటకు పరుగులు తీశారు. సిబ్బంది కూడా భయభ్రాంతులు చెంది, పరుగులు తీసింది. ప్రత్యక్ష ప్రసారంలో నేపథ్యంలో అల్లా హెూ అక్బర్ అంటూ నినాదాలు వినబడ్డాయి. లేడీ యాంకర్ ప్రాణభయంతో బయటకు వచ్చారు.

**అణు కట్టడికి ఇరాన్ చెల్లుచీటి?**

ఇజ్రాయెల్ భీకర దాడులకు స్పందనగా ఇరాన్ కీలక నిర్ణయం తీసుకోనుంది. ప్రపంచ స్థాయి అణు కట్టుబాట్ల ఒప్పందం నుంచి ఇరాన్ వైదొలగనుంది. ప్రపంచంలో ఏ దేశం కూడా అణుయుద్ధానికి దిగకుండా చేసేందుకు కట్టడిగా ఉండేందుకు గతంలో అణువ్యాప్తి నిరోధక ఒడంబడిక (ఎన్‌పిటి) కుదిరింది. సంబంధిత కట్టుబాట్లకు పలు దేశాలు సమ్మతి తెలిపాయి. సంతకాలు చేశాయి. అయితే తమ దేశపు అణు కేంద్రాలను టార్గెట్‌గా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు సాగించడం , తమ దేశపు అణుశాస్త్రవేత్తలు కొందరు దుర్మరణం చెందడంతో ఇక ఎన్‌పిటి కట్టుబాట్లతో తమకు అవసరం లేదని ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్‌పిటి నుంచి వైదొలిగే ముసాయిదా తీర్మానం రూపొందిస్తున్నారు. దీనిని పార్లమెంట్‌లో ఆమోదింపచేసిన తరువాత అధికారికంగా ఈ ఒడంబడిక నుంచి వైదొలుగుతారని ఇరాన్ అధికార వర్గాలు ఈ వార్తను ధృవీకరించాయి.

# పోలవరంలో మార్పులు.. తెలంగాణకు శాపాలు

ప్రాంతంలో ఎలాం టి అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల విస్తరణ కు పాల్పడుతుందని మంత్రి ఉత్తమ్ ఆరోపించా రు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తో పా టు సాంకేతిక సలహా మండలి సూచనలకు వ్య తిరేకంగా ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖా నుంచి 2005 అక్టోబరు 25 న అనుమతి లభించిన విషయాన్ని ఆయన తన లేఖలో గుర్తుచేశారు. కాలక్రమంలో ఎపి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ మార్పులకు శ్రీకారం చుట్టిందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఇదే విషయమై 2011 ఫిబ్రవరి 8 న కేంద్రం పనులను నిలిపి వేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎపి చర్యలపై తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ పనులు కొనసాగుతుండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికి ప్రాథమికంగా ఆమోదించిన భాగాలకు మాత్రమే నిధులు రీఎంబర్స్‌మెంట్ కొనసాగుతుందని, అయినప్పటికీ ఎపి ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘనకు పాల్పడి భారీ మార్పుల చేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

ప్రాజెక్టు విస్తరణ పై 2022 సెప్టెంబర్ 6వ తేదీన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సాంకేతిక నివేదికలు అవసరం అవుతాయని పేర్కొన్న విషయాన్ని మంత్రి ఆ లేఖలో ప్రస్తావించారు. పైగా పర్యావరణ అనుమతులు కూడా అవసరం ఉందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లేఖలో ఉటంకించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం మొదట ఆమోదించిన ప్రమాణాల ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎపిప్రభుత్వం ఉల్లంఘనలకు పాల్పడడమే కాకుండా కుడి కాలువ హెడ్ స్లూయిస్ నుంచి 20 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం నుంచి 40 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి పెంచుతూ డిజైన్ లో మార్పులు చేసిందన్నారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ(ఇ.ఏ.సి) పరిగణనలోకి తీసుకోవద్దని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. తమ అభ్యంతరాలను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, ఎపి ప్రతిపాదనలను ఇ.ఏ.సి సమావేశంలో తిరస్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ లేఖలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేం:సుప్రీం కోర్టు

చేశారన్న అభియోగాలను పునరుద్ధరిస్తూ జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్ 29 వ తేదీన తీర్పు చెప్పింది. దీనిని తాజాగా సుప్రీం కోర్టు%ఔ% వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. కేసు పూర్వాపరాలు%ఔ%. 2015 జూన్ 16 వ తేదీన సాయంత్రం 6.30 గంటల సమయం లో అమృత్‌సర్ లోని వర్కాబటాలో రోడ్డులోఐ20 కారులో వెళ్తున్న వ్యక్తిని బొలెరో , ఇన్నోవా, వర్నా కార్లలో వచ్చిన 9 మంది పోలీసులు చుట్టుముట్టారు. సివిల్ దుస్తుల్లో వచ్చిన వారు.. తుపాకులతో దగ్గరి నుంచి కారులో ఉన్న ముఖ్జీత్ సింగ్‌పై కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల సంఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు వ్యక్తులు అప్రమత్తం చేయడంతో స్థానికులు గుమికూడారు. ఈలోగా డీసీపీ పరంపాల్ సింగ్ అక్కడికి వచ్చారు. భారీగా పోలీసులను మోహరించారు. నంబరు ప్లేట్లను తొలగింపజేశారు. ఈ ఘటనపై నకిలీ ఎన్‌కౌంటర్ కేసు నమోదైంది. ఈ కేసును రద్దు చేసేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు 2019 మే 20 వ తేదీన నిరాకరించింది. దీంతో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో డిసిపితోపాటు పోలీసుల ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతీ అక్కరలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# నోటి క్యాన్సర్ హెచ్చరికలు

ప్రపంచవ్యాప్తంగా నోటి క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. నోరు, పెదవులు, నాలుక, గొంతు భాగాల్లో నోటి క్యాన్సర్ ప్రభావం చూపుతుంది. ఏటా వేలాది మంది ఉసురు తీస్తున్నది. తొలి దశలో వ్యాధిని గుర్తించడమే చికిత్సకు, రోగి త్వరగా కోలుకోవడానికి కీలకంగా నిలుస్తుంది. లక్షణాలు గుర్తించకపోతే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యమైపోతుంది. కాబట్టి, నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవడానికి కొన్ని హెచ్చరికలు కనిపిస్తాయి. వాటినినిర్లక్ష్యం చేయకూడదు.

**నోట్లో పుండ్లు..** నోట్లో ఏర్పడిన పుండ్లు రెండు వారాల్లోగా తగ్గకపోతే అనుమానించాల్సిందే. అయితే, కొన్నిసార్లు పుండ్లు త్వరగా తగ్గిపోయినప్పటికీ, క్యాన్సర్ మాత్రం అలాగే ఉండిపోతుంది. ఈ పుండ్లు పెదవులు, చిగుళ్లు, బుగ్గల లోపలి భాగంలో కనిపిస్తాయి. వీటినుంచి రక్తం కారొచ్చు. లేదంటే ఇబ్బందికరంగా అనిపించవచ్చు. దంత వైద్యుణ్ని కలిసి పరీక్ష చేయించుకోవడం వ్యాధిని తొలిదశలో గుర్తించడానికి వీలు కనిపిస్తుంది.

**మొద్దుబారడం, నొప్పి..** నోట్లో ఎడతెగకుండా నొప్పి, మొద్దుబారినట్టు ఉండటం, నోరు, గొంతు, పెదవుల భాగాల్లో మంటగా అనిపించడం నోటి క్యాన్సర్‌కు సంకేతం కావొచ్చు. వీటిని సాధారణంగా దంత సమస్యలుగానో, నరాల సమస్యలుగానో పొరబడుతుంటారు.

**మింగడంలో ఇబ్బంది..** మింగడం, నమలడం, నాలుక, దవడ కదపడంలో ఇబ్బందిగా ఉంటే తేలిగ్గా తీసుకోకూడదు. ఇది నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతం కావొచ్చు. గొంతులో గడ్డలా అనిపిస్తుంది. దీంతో ఆహారం లోపలికి వెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్, ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఇలా జరుగుతుంది. కానీ, ఎక్కువ రోజులు సమస్య కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు.

**నోటి దుర్వాసన...** నోటి దుర్వాసనను చాలామంది మామూలు విషయంగా భావిస్తారు. అయితే, ఇది ఎక్కువ కాలంపాటు కొనసాగితే జాగ్రత్త వహించాలి. నోటి దుర్వాసన నోటి క్యాన్సర్‌కు తొలిదశ సంకేతం కూడా అవ్వొచ్చు.

# భూభారతి చట్టం కు ప్రాధాన్యతనిస్తూ రైతుల సమస్యలు పరిష్కరించాలి ...





## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సత్యమేవ జయతే- కొండాపూర్ కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భముగా కొండాపూర్ మండలంలో ఇటీవల నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సమీక్షించారు. భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ను , రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించిన భూ సమస్యలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు భూభారతి చట్టం 2025 కు ప్రాధాన్యతనిస్తూ, వారి భూమి సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి ,తహసీల్దార్ అశోక్ ,రెవెన్యూ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండాపూర్ మాజీ ఎంపీటీసీ ఎం, నరసింహారెడ్డి, గొల్లపల్లి పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తంతో రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం 9 రోజులలో రైతుభరోసా ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ...





## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

సత్యమేవ జయతే- కొండాపూర్రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్లోని రాజేంద్రనగర్లో గల ప్రొజయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ క్రమంలో జిల్లాలోని కొండాపూర్ మండలం కేంద్రం లోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1 వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసంధానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు.

రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, నిరుపేద రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు.

ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు.

18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని, పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామగ్రామన నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కులగణన, ఎస్.సి. వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, రాష్ట్రంలో 'దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం ద్వారా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లి ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, కొండాపూర్ తహశిల్దార్ అశోక్, ఆత్మ చైర్మన్ ప్రభు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారి అధికారులు,ఆదర్శ రైతులు,సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితులను పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



సత్యమేవ జయతే – కోరుట్ల కోరుట్ల : పట్టణంలోని మెట్పల్లి రోడ్డు జాతీయ రహదారి పక్కన గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రం సమీపంలో భారీ విగ్రహాన్ని మరోచోటికి తరలిస్తున్న క్రమంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరామర్శించారు.

హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే అండగా ఉంటానని భరోసానిచ్చారు. విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విద్యుత్ ప్రమాదం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి



సత్యమేవ జయతే- మునిపల్లి మండలంలోని బుదేరా గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించి ఏసీబీ మెదక్ డిఎస్పి సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోయిల మండలానికి చెందిన ఓ వ్యక్తి మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో వాటర్ సర్వీసింగ్ సెంటర్, ఓపెన్ ప్లాట్ కు కొత్త ఇంటి నెంబర్ కేటాయింపు కు అనుమతి కోసం బుదేరా గ్రామపంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి రూ. 8000 లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, ఫిర్యాదు దారుడి మధ్య ఒప్పందం కుదుర్చుకొని సోమవారం నాడు డబ్బులు ఇస్తానని ఒప్పుకున్నాడు. ఆ మేరకు సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి కి రూ. 8,000 లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితురాలు చేతివేళ్లు రసాయన పరీక్షలో సానుకూల ఫలితం రావడంతో నిందితురాలు తన విధిని సక్రమంగా నిజాయితీగా నిర్వర్తించకుండా అనవసర ప్రయోజనం పొందారు. భద్రత కారణాలవల్ల ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచుతున్నామన్నారు. అందువలన మునిపల్లి మండలం బుదేరా గ్రామపంచాయతీ కార్యదర్శి, నిందితురాలు నాగలక్ష్మి ని అరెస్ట్ చేసి హైదరాబాద్లోని నాంపల్లి లో గల స్పెషల్ ఏసీబీ కేసుల కోర్టు విచారణ కోసం అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి సుదర్శన్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగినట్టు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వివరాలకు 1064 టోల్ ఫ్రీ నెంబర్, 9440446106 గల నంబర్లను బాధితులు సాంప్రదించవచ్చని సూచించారు. బాధితుల పేర్లను గోపెయంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలు ఏసీబీ ఇన్స్పెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు ఉన్నారు .

## సర్కార్ బడికి తాళం వేసిన కాంట్రాక్టర్.. బయటే ఉండిపోయిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : సర్కార్ బడికి ఓ కాంట్రాక్టర్ తాళం వేశాడు. తనకు రావాల్సిన రూ.40 లక్షలు ఇచ్చేవరకు తాళం తీసేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నాడు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నాడు. దీంతో చేసేదేమీ లేక వారంతా బయటే ఎదురుచూస్తూ ఉండిపోయారు. ఈ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రాజురలో చోటుచేసుకుంది.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా రూ.40 పెట్టుబడి పెట్టి పాఠశాల పూర్తి మరమ్మతులు చేయించానని, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించానని సదరు కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ బిల్లులను చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. సరైన సమయంలో బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలయ్యానని తెలిపారు. ఉన్న ఆస్తులను, ఎడ్లు, ట్రాక్టర్లు, అమ్ముకుని ఆ బాకీలు కట్టానని.. ఇంకా కట్టాల్సిన అప్పులు అలాగే ఉన్నాయని చెప్పారు. అప్పులు ఇచ్చిన వాళ్లు వేధిస్తున్నారని.. వెంటనే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలకు తాళం వేశానని.. ఇప్పటికీ నా బిల్లులు చెల్లించకపోతే, ఇక్కడే పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు.

## కండక్టర్ లేకుండానే బయల్దేరిన బస్సు.. ప్రయాణికులు చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు తీసుకెళ్లిన డ్రైవర్!



సత్యమేవ జయతే – గోదావరిఖని గొధవరిఖనీ : విధి నిర్వహణలో ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వహించాడు. ఆ బస్సులో తనతో పాటు రావాల్సిన కండక్టర్ వచ్చాడో లేడో కూడా పట్టించుకోకుండానే బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లాక కండక్టర్ ఎక్కలేదనే విషయాన్ని ప్రయాణికులు గమనించి చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు బస్సును తీసుకెళ్లాడు. గోదావరిఖని డిపో పరిధిలో సోమవారం ఈ ఘటన జరిగింది.

వివరాల్లోకి వెళ్తే.. గోదావరిఖని బస్టాండ్ నుంచి కరీంనగర్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ %ూ%027 0286 ( గోదావరిఖని డిపో) బస్సు సోమవారం ఉదయం 11 గంటలకు బయల్దేరాల్సి ఉంది. అయితే హడావుడిగా వచ్చిన బస్సు డ్రైవర్ బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లిన తర్వాత టికెట్లు తీసుకోవడానికి ఎవరూ రాకపోవడంతో పలువురు ప్రయాణికులు అనుమానంతో.. మీరే టికెట్ ఇస్తారా? అని బస్సు డ్రైవర్‌ను అడిగారు. దానికి కండక్టర్‌నే టికెట్లు ఇస్తాడని బదులిచ్చాడు. దానికి మరి బస్సులో కండక్టర్ లేడు కదా అని ప్రయాణికులు ఎదురు ప్రశ్నించడంతో బస్సు డ్రైవర్ షాకయ్యాడు. వెంటనే బస్సును ఆపి.. తిరిగి బస్టాండ్‌కు తీసుకొచ్చాడు.

ఈ ఘటనపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కండక్టర్ ఎక్కాడో లేదో కూడా చూడకుండా విధిలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రవర్తనతో బస్సు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని నిలదీశారు. సంబంధిత డ్రైవర్‌పై గోదావరిఖని బస్ డిపో మేనేజర్‌కు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు.

సత్యమేవ జయతే



# బదిలీకి నై.. ఉన్న చోటుకే సై!



**- ట్రాన్స్‌ఫర్ల నుంచి మినహాయింపు కోసం సెర్ప్ ఉద్యోగుల పైరవీలు?**

**- ప్రస్తుతం ఉన్న స్థానానికే మొదటి ప్రాధాన్యత**

**- తప్పదనుకుంటే అధికార ప్రజాప్రతినిధులతో ఒత్తిడి**

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ (డీఆర్ఏ)లో చేపడుతున్న బదిలీల్లో అప్పుడే పైరవీల పర్వం మొదలైంది. ఏళ్లకేళ్లుగా పాతుకుపోయిన కొంతమంది ఉద్యోగులు, జిల్లా కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ససేమిరా అంటున్నట్లు తెలుస్తున్నది. దీర్ఘకాలంగా జిల్లాలో కొనసాగుతున్న వారంతా విధిగా పకజిల్లాల ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉన్నా, ప్రస్తుతం కొనసాగుతున్న జిల్లానే మొదటి ప్రాధాన్యతలో ఎంచుకున్నట్లు తెలిసింది.

తమను యథాస్థానంలో కొనసాగించేలా రాజకీయ ఒత్తిళ్లకు కూడా దిగుతున్నట్టు డీఆర్ఏ వర్గాల్లో చర్చ కొనసాగుతున్నది. వివిధ రకాల కారణాలతో కొన్నేళ్లుగా సెర్ప్‌లో బదిలీలు జరగకపోగా, వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న పలు కేటగిరీలకు చెందిన ఉద్యోగులు ఆయా విభాగాల్లో గట్టి పట్టు సంపాదించినట్టు పేరొంటున్నాయి. వాటిలో జరిగే లోటుపాట్లు కూడా వారికి క్షుణ్ణంగా తెలియడంతో ఏకచత్రాధిపత్యం చెలాయిస్తున్నట్లు తెలుస్తున్నది.

అలాగే అత్యధిక మంది ఉద్యోగులు ప్రస్తుతం పనిచేస్తున్న చోట, ఉద్యోగానికి సమాంతరంగా పలు వ్యాపారాలు కూడా మొదలుపెట్టి నాలుగు చేతులా సంపాదిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుత స్థానాల నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ అయితే ఆదాయ ఆర్జనకు భారీగా గండి పడుతున్నది. క్షేత్రస్థాయి సందర్శనలు లేకుండానే ఉన్నచోట నుంచే విధులు నిర్వర్తించే అవకాశానికి కూడా దూరమవుతారు.

ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లి ఆదాయ మార్గాలు దూరం చేసుకుని శారీరక శ్రమను కొని తెచ్చుకునే బదులు, ఎలాగోలా అధికారులను ఒప్పించి యథా స్థానాల్లో కొనసాగేందుకు ఉమ్మడి జిల్లాలోని పలువురు సెర్ప్ ఉద్యోగులు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో వివిధ కేడర్లలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు బదిలీలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఎల్ 5 కేటగిరీ కింద అదనపు డీఆర్డీవోల బదిలీలు పూర్తి చేయగా, ఎల్ ఫోర్ కేటగిరీ కిందికి వచ్చే డీపీఎంలకు కూడా నేడో రేపో బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

అలాగే ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు కూడా బదిలీలు చేపట్టేందుకు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్స్ ఇచ్చుకునే అవకాశం కల్పించారు. ఉమ్మడి జిల్లాలో ఎల్ 5 నుంచి ఎల్ 1 వరకు 700 పై చిలుకు ఉద్యోగులు ఉండగా, ఎల్ 5 కేటగిరీ అధికారులకు కౌన్సెలింగ్ పూర్తయి, బదిలీ ఉత్తర్వులు కూడా విడుదల చేశారు. అనంతరం ఎల్ 4 కేటగిరీ పరిధిలోకి వచ్చే డీపీఎం లకు ఒకటిరెండ్రోజుల్లో కౌన్సెలింగ్ చేయనున్నారు.

స్థాన చలనానికి సుముఖంగా లేని పలువురు డీపీఎంలు అధికార పార్టీ పెద్దల వద్దకు పరుగులు తీస్తున్నట్టు తెలుస్తున్నది. కుంటిసాకులు చెబుతూ తమను ఉన్న స్థానాల్లోనే కొనసాగించేలా ఆదేశించాలని వేడుకుంటున్నట్టు, మరి కొంత మంది సిఫారసు లేఖలతో సెర్ప్ సీఈవోను ముందే కలుస్తున్నట్టు వినికిడి. గ్రామీణ ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా విధులు నిర్వర్తించాల్సిన గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగుల బదిలీల్లో పైరవీలకు తావు కల్పిస్తే, ఆ సంస్థ లక్ష్యం నీరుగారి పోయే అవకాశాలున్న దృష్ట్యా పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులు కోరుతున్నారు.

# ప్రకటనలకే పరిమితం !



**ప్రకటనలకే పరిమితం !**

**- ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటుపై కానరాని ముందడుగు**

**- ఇప్పటివరకూ చేపట్టని నిర్మాణ పనులు**

**- నూతన విద్యా సంవత్సరం మొదలైనా కానరాని చర్యలు**

**- సుద్దులంలో భూసేకరణకు అటవీ శాఖ కొర్రీలు**

**- బోధన్ మండలం బెల్లాల్‌లో ఏర్పాటుపై అస్పష్టత**

**- ప్రతిపాదనల్లోనే నిజామాబాద్ అర్బన్, బాల్కొండ**

**- భూసేకరణ, నిధులు లేకుండానే సర్కారు హడావుడి**

**- చొరవ చూపని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు**

సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం కేవలం మాటలకే పరిమితమైంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఇప్పటి వరకు నాలుగు నియోజకవర్గాలకు వీటిని మంజూరు చేసినట్లు ప్రకటించింది.కానీ ఇప్పటివరకు భూసేకరణ, నిధులు మంజూరు ప్రక్రియ పూర్తికాలేదు. ఇప్పటికే పాత విద్యాసంవత్సరం పోయి మరో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయినప్పటికీ పాలకుల్లో చలనం కరువైంది. కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో మంజూరవగా, నిజామాబాద్ జిల్లాలో బాన్సువాడ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఏ ప్రాంతంలో ఎప్పటి లోపు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తారనే విషయంపై స్పష్టత కొరవడింది. మొదటి విడుతలో 19 నియోజకవర్గాలు, రెండో విడుతలో 20 నియోజకవర్గాల్లో స్కూళ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యాప్తంగా శంకుస్థాపన చేశారు. ఉమ్మడి జిల్లాలోనూ జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్‌లోనే శంకుస్థాపనలు జరిగాయి. బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండంలోని పీఎస్ఆర్ నగర(సోంపూర్ శివారు)లో 20 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. మద్నూర్‌లో నెలలు గడుస్తున్నా పునాది రాయి తీసింది లేదు. బాల్కొండ, నిజామాబాద్ అర్బన్, కామారెడ్డి నియోజకవర్గాలకు సంబంధించిన యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమైంది.

- తట్టెడు మట్టి తీయలేదు

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుపై ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఘనంగా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి యంగ్ ఇండియా స్కూల్‌ను సాధించినట్లుగా సోషల్ మీడియాలోనూ చెప్పుకున్నారు. తీరా నెలలు గడుస్తున్నా శంకుస్థాపన ముచ్చటే లేకుండా పోయింది. అంక్సాపూర్ లేదంటే అంకాపూర్‌లో ఏర్పాటు చేయాలని యంత్రాంగం యోచిస్తుండగా ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

నిజామాబాద్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ భూముల కొరత వేధిస్తున్నది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైనట్లు చెబుతున్నారు. రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా స్కూల్‌ను డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే నిర్ణయించారు. ఇక్కడ 25 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. నోటిఫికేషన్ ఇచ్చే సమయానికి ప్రతిపాదిత స్థలంలో అటవీ శాఖ భూములు ఉన్నట్లు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో ఏర్పాటు ప్రక్రియ అటకెక్కింది.

తొమ్మిది ఎకరాలకు అటవీ శాఖ కొర్రీలు పెడుతున్నది. 14 ఎకరాలకు అభ్యంతరాలు లేవు. కానీ 25 ఎకరాలు స్థలం అవసరం ఉంది. బాన్సువాడలో మంజీరా నది పరీవాహక ప్రాంతమైన పోతంగల్ మండలంలో ఏర్పాటు చేయబోతున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లింగంపేట మండలం మోతె గ్రామంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ 25 ఎకరాలను బదిలీ చేయబోతున్నారు. జుక్కల్‌లో మద్నూర్‌లో శంకుస్థాపన జరిగినప్పటికీ తట్టెడు మట్టి ఎత్తలేదు.

పనులు కూడా షురూ కాలేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లుగా చెబుతున్నప్పటికీ మాటలకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పరిమితమైనట్లు ప్రజలు భావిస్తున్నారు. వీటి నిర్మాణాలు పూర్తి కావడానికి సుమారు రెండేండ్లు పట్టే అవకాశం ఉన్నది. అడ్మిషన్లు స్వీకరించి తరగతులు ప్రారంభించే నాటికి అసెంబ్లీ ఎన్నికలు వచ్చే వీలుంది. భారీ వ్యయంతో సుమారు 25 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం ఇప్పట్లో పూర్తవడం కష్టతరమే. సుమారుగా రెండు నుంచి మూడేండ్ల వరకు పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

- 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మాణం..

పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం సమీకృత గురుకుల స్కూళ్లను ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు చెప్పుకుంటున్నది. అంతర్జాతీయ ప్రమాణాలతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొంటున్నారు. ప్రకటనలకు దీటుగా పనులు మాత్రం జరగడం లేదు. గతేడాది అక్టోబర్ 11న రాష్ట్రవ్యాప్తంగా 19 నియోజకవర్గాల్లో తొలి దశలో శంకుస్థాపనలు చేయడంతో ఈ ప్రక్రియ మొదలైంది. 25 ఎకరాల్లోపు స్థలాన్ని సేకరించి ఒకే చోట ఒకటి నుంచి ఉన్నత విద్య వరకు విద్యను అభ్యసించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో సీటు దక్కించుకున్న విద్యార్థికి రూపాయి ఖర్చు లేకుండానే నాణ్యమైన విద్య అందుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నది.

ఈ కార్యక్రమాన్ని సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు చెబుతుండగా ఉమ్మడి జిల్లాకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు మోక్షం లభించకపోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రతిష్టాత్మక స్కూల్స్ నిర్మాణాలు చకచక చేపట్టడంలో విఫలమైయ్యారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది. బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న బాల్కొండ, కామారెడ్డి, నిజామాబాద్ అర్బన్‌లో యంగ్ ఇండియా స్కూళ్ల ముచ్చటే కరువైంది. ప్రతిపాదనలకే పరిమితమైంది. పరిపాలన అనుమతులూ రాలేదు. బోధన్‌లో బెల్లాల్‌లో ఏర్పాటుకు నిశ్చయించినట్లుగా తెలిసినా, అధికారికంగా ప్రకటన చేయలేదు.

# ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు రాలేదని ఆందోళన.. వాటర్ ట్యాంక్ ఎక్కి

సత్యమేవ జయతే - వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదని ఓ యువకుడు నిరసనకు దిగాడు. ఊరిలోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. దీంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువు కొమ్ము తండాలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. చెరువుకొమ్ము తండాకు చెందిన ధరావత్ సుమన్ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గతంలో అతని ఇల్లు కాలిపోయింది. దీంతో తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నాడు. కానీ



ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని తెలియడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుండటపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలోనే ఊరిలోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని ఆందోళన చేశాడు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదని.. కాంగ్రెస్ నాయకులు చెప్పగానే అనర్హులకు జాబితాలో చోటు దక్కిందని మండిపడ్డాడు. ఇందిరమ్మ ఇల్లు కేటాయించకపోతే తనకు ఆత్మహత్యే శరణ్యమని బెదిరించాడు.

ధరావత్ సుమన్ వాటర్ ట్యాంక్‌పైకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని.. అతన్ని సముదాయించి కిందకు దించారు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూముల సమస్యలు పరిష్కరించుకోవాలి.. పెద్దపల్లి తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : భూ భారతి పేరుతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని పెండింగ్ లో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని పెద్దపల్లి తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, తుర్కల మద్దికుంట గ్రామాల్లో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి వారికి ఉన్న భూ సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ రాజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో చాలా కాలంగా రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల భూముల సమస్యల పరిష్కారానికి భూ భారతి కార్యక్రమంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని ఈ సదస్సులను వినియోగించుకుంటూ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకుని బాధితుల భూములకు సర్వహక్కులు పొందేందుకు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయిబ్ తహసీల్దార్ విజేందర్, భానుకుమార్, వెంకటరాజిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం.. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల పై అవగాహన**



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఆదేశాల మేరకు గంజాయి, మత్తు పదార్థ రహిత సమాజం కోసం వినూత్నంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నిజామాబాద్ ఏసీబీ రాజా వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి ఆధ్వర్యంలో ఎస్సై మొగులయ్య సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో గంజాయి మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రచారం నిర్వహించడంతో పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. యువత మత్తుకు బానిసగా మారి తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని వారు అన్నారు. మత్తు పదార్థాలను వినియోగించడం, సరఫరా చేయడం చట్టరీత్య నేరమని వారు పేర్కొన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలను వినియోగించినట్లు దృష్టికి వస్తే ప్రజలు వెంటనే తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 కు సమాచారం అంది ఇవ్వాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో ఏఎస్సై హబీబ్, హెడ్ కానిస్టేబుల్ సలీం, సిబ్బంది అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా మీటింగ్‌లకు వస్తే అరెస్టు చేయిస్తాం.. రిపోర్టర్లకు కాంగ్రెస్ నేత ఝాన్సీ రెడ్డి బెదిరింపు కాల్స్



సత్యమేవ జయతే - మహబూబాబాద్ మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్తగారు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి రెచ్చిపోయారు. నమస్తే తెలంగాణ, టీన్యూస్ రిపోర్టర్లకు కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. రిపోర్టర్లకు ఆమె స్వయంగా కాల్స్ చేసి.. " మా పార్టీ మీటింగ్‌లకు మీరు రావద్దు.. మా పార్టీ కార్యక్రమాలకు మేం పిలిచినప్పుడు మాత్రమే రావాలి. లేకపోతే మా కార్యకర్తలతో కొట్టిస్తాం. పోలీసులతో అరెస్టు చేయిస్తాం" అంటూ హెచ్చరించారు.

ఇటీవల పల్లె బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. వారిని మొహం పట్టుకుని హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు తిరగబడుతున్న దృశ్యాన్ని కవర్ చేస్తున్న నేపథ్యంలో నమస్తే తెలంగాణ, టీ న్యూస్ రిపోర్టలకు కాల్స్ చేసి బెదిరింపులకు దిగారు. దీనిపై మీడియా వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల అధికారిక కార్యక్రమాలను కవర్ చేసేందుకు రిపోర్టర్లకు పూర్తి హక్కు ఉంటుందని.. అలాంటి సమయంలో ప్రెస్ ప్రతినిధులను బెదిరించడమేంటని ప్రశ్నిస్తున్నాయి. జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే దాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడిగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. ఈ ఘటనపై సంబంధిత మీడియా సంస్థలు స్పందించాలని, పాత్రికేయ సంఘాలు కూడా స్పందించి రిపోర్టర్ల హక్కులను కాపాడే చర్యలు తీసుకోవాలని మీడియా వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కర్రలు, కత్తులతో అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసులు



సత్యమేవ జయతే – ములుగు ములుగు : ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని అడవిలో ఆదివాసులు వేసుకున్న గుడిసెలను కూల్చివేసినందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కత్తులు, కర్రలతో ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరగబడ్డారు. గుడిసెలను అధికారులు తీసుక వచ్చిన జెసిబి, ట్రాక్టర్లను వెనక్కి పంపించారు. అటవీ శాఖ అధికారుల తీరుపై ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు.
కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు.
ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

కర్రలు, కత్తులతో అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసులు
సత్యమేవ జయతే – ములుగు ములుగు : ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని అడవిలో ఆదివాసులు వేసుకున్న గుడిసెలను కూల్చివేసినందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కత్తులు, కర్రలతో ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరగబడ్డారు. గుడిసెలను అధికారులు తీసుక వచ్చిన జెసిబి, ట్రాక్టర్లను వెనక్కి పంపించారు. అటవీ శాఖ అధికారుల తీరుపై ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు.
కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు.
ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## నిరుపేదలకు నీడ కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



సత్యమేవ జయతే – నల్లబెల్లి నల్లబెల్లి : నిరుపేదలకు ఉండేందుకు నీడ కల్పిరడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని నల్లబెల్లి, లెంకాలపల్లి, రుద్రగూడెం, రంగాపురం, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ మంజూరి చేస్తామన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేద వర్గాలకు కూడు, నీడ కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి తోపాటు ముఖ్య నాయకులు లబ్ధిదారులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు గ్రహీత మద్దాలి వెంకటేశ్వరరావుకు సన్మానం



సత్యమేవ జయతే – వనపర్తి వనపర్తి : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన చదువుకోవాలి అన్న సినిమాకు గద్దర్ అవార్డు వరించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. వనపర్తి జిల్లా వాసికి తొలిసారి ఈ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలకు సంబంధించిన విద్యా బోధనపై మద్దాలి వెంకటేశ్వరరావు సామాజిక బాధ్యతతో చదువుకోవాలి పేరుతో సినిమాను నిర్మించారు.
ఈ మేరకు కనిమెట్ట గ్రామంలో వెంకటేశ్వరరావుకు సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాదం రాణి, భక్షి శ్రీధర్ రావు, మాజీ వార్డు సభ్యులు నందిపేట సురేష్ కుమార్ యాదవ్, మంద బాబు, దొడ్ల వెంకటరాముల యాదవ్మొగిలి సాయి కుమార్ యాదవ్, మెడమోని రామకృష్ణ, మద్దాలి హరినాథ్ రావు, మంద నరేందర్, మంద దేవరాజ్, మంద రాము, మద్దాలి రామకృష్ణారావు, వాకిటి ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

# 130 క్వింటాళ్లకు రిక్వెస్ట్ పెడితే.. 130 కేజీలే తూకం..

- 'మూడు నెలల బియ్యం'తో డీలర్లకు ముప్పు తిప్పలు
- మొన్నటిదాకా 'ఆరు ముద్రలు- మూడు తూకాల'తో సతమతం
- ఇప్పుడు బియ్యం పంపిణీలో కొత్త సాఫ్ట్‌వేర్‌తో బోలెడు తంటాలు
- తాజాగా రేషన్ 'పోర్టబిలిటీ రిక్వెస్ట్'పైనా గందరగోళం
- అవగాహన కల్పించకపోడంతో ఆపరేటింగ్‌లో పొరపాట్లు
- రిక్వెస్ట్‌ను ఒక్కసారే తీసుకునేలా అప్లికేషన్ రూపకల్పన
- పొరపాటు రిక్వెస్ట్లను సరిచేసుకునే అవకాశం నిల్
- ఫలితంగా అదనపు కోటాను కోల్పోతున్న పలువురు డీలర్లు
- కార్డుదారులకు సమాధానం చెప్పలేక తెల్లమొఖం




| DKR Month | DKR Year | Commodity | | | |
|---|---|---|---|---|---|
| | | AFSC Rice (Kgs) | FSC Rice (Kgs) | AAP Rice (Kgs) | Wheat (Pkts) |

FP Shop Allocation Details:

| DKR Month | DKR Year | Commodity | | | |
|---|---|---|---|---|---|
| | | AFSC Rice (Kgs) | FSC Rice (Kgs) | AAP Rice (Kgs) | Wheat (Pkts) |
| June | 2025 | 5040 | 28044 | 0 | 1698 |
| June | 2025 | 130 | 0 | 0 | 0 |

సత్యమేవ జయతే – ఖమ్మం
ఖమ్మం : మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలన్న తొందరలో కొత్తగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన ప్రభుత్వం.. దాని వినియోగంపై రేషన్ డీలర్లకు ముందస్తుగా అవగాహన కల్పించలేదు. తెలియక పొరపాటుగా ఆపరేట్ చేసినా సరిదిద్దుకునే అవకాశాన్ని ఆ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ (యాప్)లో కల్పించలేదు. దీంతో సరైన అవగాహన లేకుండా రంగంలోకి దిగిన డీలర్లు.. దాని ఆపరేటింగ్‌లో పొరపాట్లు చేస్తున్నారు. ఫలితంగా అనేక తంటాలు పడుతున్నారు.
ఆఖరికి అదనపు కోటా రేషన్ బియ్యాన్ని కోల్పోతున్నారు. ఆ తరువాత కార్డుదారులకు సమాధానం చెప్పలేక తెల్లమొహం వేస్తున్నారు. 'వన్ నేషన్ వన్ రేషన్' అని, 'పేద కుటుంబాలు తమ రేషన్‌ను దేశంలో ఎక్కడి చౌకదుకాణం నుంచైనా తీసుకోవచ్చు' అని ఆర్భాటాలు ప్రదర్శిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. దాని అమలుకు సరైన చర్యలు తీసుకోకపోవడంతో క్షేత్రస్థాయిలో ఇటు డీలర్లు, అటు కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు. -రఘునాథపాలెం, మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ కోసం కొత్తగా ప్రభుత్వం తీసుకొచ్చిన సాఫ్ట్‌వేర్ రేషన్ డీలర్లను అవస్థలకు గురి చేస్తూనే ఉంది. నూతన అప్లికేషన్‌పై అవగాహన కల్పించకపోవడంతో దానిని అర్థం చేసుకునేందుకు డీలర్లు సతమతవుతున్నారు. 'ఈ-పాస్' యంత్రంలో ఆప్‌డేట్ చేసిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ (యాప్)ను ఎలా ఆపరేట్ చేయాలో అర్థం కాక జూన్ నెల మొదట్లో అనేకమంది డీలర్లు షాపులను బంద్‌పెట్టి కూర్చున్నారు. అయితే 'ఆరు వేలిముద్రలు మూడు తూకాలు' విధానం వల్ల జరుగుతున్న జాప్యాన్ని గుర్తించిన ప్రభుత్వం.. దానిని మూడు వేలిముద్రలకు కుదించి డీలర్లకు కాస్త ఉపశమనం కలిగించింది. కానీ కొత్త సాఫ్ట్‌వేర్‌పై డీలర్లకు ముందస్తు అవగాహన కల్పించకపోవడంతో నిత్యం వారు ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నారు.

– 'పోర్టబిలిటీ రిక్వెస్ట్'పైనా గందరగోళం

తాజాగా పోర్టబిలిటీ రేషన్ (అదనపు కోటా) రిక్వెస్ట్ విషయంలోనూ డీలర్లకు సమస్య ఎదురైంది. పోర్టబిలిటీ రిక్వెస్ట్ ఎన్నిసార్లు పెట్టినా గత సాఫ్ట్‌వేర్ తీసుకునేది. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ సాఫ్ట్‌వేర్‌పై డీలర్లకు అవగాహన ఉండడంతో వారు ఈ పోర్టబిలిటీ రిక్వెస్ట్‌ను సులువుగా పెట్టేవారు. కానీ మూడు నెలల బియ్యం పంపిణీ కోసం జూన్‌లో వచ్చిన కొత్త అప్లికేషన్ అర్థం కాకపోవడంతో పోర్టబిలిటీ రిక్వెస్ట్ విషయంలో పొరపాట్లు చేసి తలలు పట్టుకుంటున్నారు. పోర్టబిలిటీ రేషన్ రిక్వెస్ట్ 'కేజీల్లో' చూపిస్తుండగా కొందరు డీలర్లు దానిని గమనించకుండా ఎప్పటిలాగానే 'క్వింటాళ్లు'గా భావించి రిక్వెస్ట్ పెట్టేశారు. కానీ అప్లికేషన్ మాత్రం 'కేజీల్లో' తీసుకుంటోంది. దీంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 100 క్వింటాళ్ల అదనపు కోటా కోసం రిక్వెస్ట్ పెట్టుకున్న డీలర్లకు కేవలం క్వింటా మాత్రమే కేటాయింపు జరుగుతోంది. దీంతో తన షాపు పరిధిలో 100 క్వింటాళ్ల అదనపు కోటా అవసరమై అర్జీ పెట్టుకున్న డీలర్‌కు క్వింటా మాత్రమే కోటా రిలీజ్ కావడంతో బిక్కమొహం వేస్తున్నాడు. బియ్యం కోసం వచ్చిన కార్డుదారులకు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నాడు.

# కురవిలో ఘనంగా బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

సత్యమేవ జయతే – వరంగల్ రూరల్
వరంగల్ రూరల్ : కురవి మండల కేంద్రంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ పంచమి సోమవారం గ్రామ దేవత (బొడ్రాయి) ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం బొడ్రాయి వద్ద ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు అప్పె రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గ్రామదేవత (బొడ్రాయి) కార్యనిర్వాహకులు
బుక్క వీరన్న %-% స్వాతి దంపతులు పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, గోపూజ, స్వస్తివాచనము, స్థలశుద్ధి కార్యక్రమం, మండపారాదనలు, హోమములు జరిపారు. తదనంతరం బొడ్రాయి దేవతకు భక్తులతచే జలాభిషేకములు, పూర్ణాహుతి, కుంభాభిషేకం, మహాదాశీర్వచనం నిర్వహించారు.
సహస్ర ఘటాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి వార్షికోత్సవ పూజలను నిర్వహించారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతాంగం పంటలు సమృద్ధిగా పండి రైతాంగం చల్లంగా ఉండేలా ఆశీర్వదించు తల్లి అంటూ పూజలు నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పూజారులు కౌశిక్ , పెనుగొండ మధు శర్మ, శివకార్తీక్, సతీష్, వివిధ పార్టీల నాయకులు నూతక్కి



నర్సింహారావు, సాంబశివరావు, సంగెం భరత్, ఎర్ర నాగేశ్వరరావు, నారాయణ రాజేందర్ కుమార్, దైద భద్రయ్య, డాక్టర్ శరత్, కర్నం రాజన్న, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ పట్టణం లో వార్డ్ నెంబర్ 19 లో దళిత బస్తిలో స్థానిక సమస్యలు పరి ష్కరించాలి...........

### కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....సోమవారం తాండూర్ పట్టణం లో కేవీపీస్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాండూర్ మున్సిపల్ వార్డ్ నెంబర్ 19 లొ పర్యటన చేయడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని 19 వార్డ్ దళితవాడలో ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలతో కూడింది.దీని వల్ల ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది.ఈ యొక్క ట్రాన్స్ ఫార్మర్ వల్ల పశువులు చనిపోయిన మనుషులు చనిపోయిన స్థానిక అధికారులకు ఎలాంటి బాధ్యత లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు.దళితవాడలోని కమ్యూనిటీ హాల్ కు ప్రహరి గోడ లేక,పందులు స్వైరవి వహం చేస్తున్నాయి.పాలకులు అయినా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మాత్రం ఏసీలు వేసుకొని గెట్ ముందల వాచ్ మెనూ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.కాని దళిత వాడ లొ మాత్రం సమస్యలు పరిష్కారం చేయడం లొ నిర్లక్ష్యం వహిస్తున్నారు.ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తాండూర్ ఎమ్మెల్యే స్పందించి తాండూర్ పట్టణంలోని దళితవాడలొ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు (కేవీపీస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో తాండూర్ మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన, కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లొ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిములు మాదిగ,కృష్ణ మాదిగ, ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎస్ సి ఎస్ టీ బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూరు చెంద్రయ్య,కేవీపీస్. జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, జిల్లా నాయకులు గుమ్మడి రత్నం,కేవీపీస్ పెద్దేముల్ మండల అధ్యక్షులు కోళ్ల గోపాల్,రైతు సంఘం జిల్లా నాయకులు ఆర్.మహిపాల్, బలరాం,.రవి,నరేష్,వై.రాములు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ విజయేందిర బోయి

సత్యమేవ జయతే – మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా సోమవారం ఆమె జడ్చర్ల మండలం, పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు .భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా



కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

మంగళవారం17 జూన్ 2025

# అస్తవ్యస్తంగా వరద కాల్వ

**- కంపచెట్లతో నిండిపోయిన కాల్వ కట్టలు**

**- పట్టించుకోని ప్రభుత్వం**

**- చెరువులు నిండేదెలా అని రైతుల ఆందోళన**



సత్యమేవ జయతే - మిర్యాలగూడమిర్యాలగూడ : ప్రభుత్వ ఏఎమ్మార్పీ వరద కాల్వ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో దీని పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కావస్తున్నా మరమ్మతులకు నిధులు విడుదల చేయకపోవడంతో వరద కాల్వ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది.

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టులో ఎత్తిపోతల పథకం ద్వారా చివరి భూములకు సాగునీరు అందించే లక్ష్యంతో ఏఎమ్మార్పీ వరద కాల్వను నాటి ప్రభుత్వం నిర్మించింది. ఈ కాల్వను 83 కిలోమీటర్ల పొడవులో నిర్మించారు. 81 ప్యాకేజీలో 27 డిస్ట్రిబ్యూటర్లు, 110 ప్యాకేజీలో 15 డిస్ట్రిబ్యూటర్లతో పాటు తూములను ఏర్పాటు చేశారు. ఈ కాల్వ ద్వారా పెద్దవూర, అనుముల, నిడమనూరు, త్రిపురారం, వేములపల్లి, తిప్పర్తి మండలాల పరిధిలో 20 చెరువులను నింపే విధంగా డిజైన్ చేశారు. నేరుగా కాల్వల ద్వారా 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 575 అడుగులకుపైగా నీటి మట్టం రాగానే నేరుగా వరద కాల్వకు నీరు మళ్లించే విధంగా డిజైన్ చేశారు. ప్రాజెక్టులో 575 అడుగులలోపు నీరు ఉంటే పంప్‌హౌస్ ద్వారా నీరు ఎత్తిపోసి వరదకాల్వకు నీరు విడుదల చేస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేసి కాల్వలకు మరమ్మతులు చేయడంతో 80 చెరువుల నుంచి 80 వేల ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందడంతో రైతులు ప్రయోజనం పొందారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మతులకు నిధులు మంజూరు చేయకపోవడంతో గత ఏడాది వరద కాల్వకు పలుచోట్ల గండ్లు పడి పొలాలు దెబ్బతిన్నాయి.

- కంపచెట్లతో నిండిపోయిన వరద కాల్వ

వరద కాల్వకు రెండు వైపులా కంపచెట్లు పెరిగిపోయి రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. కాల్వలో కంపచెట్లు కారణంతో వేములపల్లి, తిప్పర్తి మండలాల్లోని భూములకు, చెరువులకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వరదకాల్వను నమ్ముకొని గత యాసంగిలో వరి పొలాలకు సాగునీరందక పంటలు ఎండిపోవడంతో మేకలు, గొర్రెలు, పశువులతో మేపేశారు. ఏఎమ్మార్పీ వరద కాల్వ ముందు భాగంలో పలు చోట్ల కాల్వ కట్టలు బలహీనంగా మారి గండ్లు పడ్డాయి. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో కాల్వలకు ముందు భాగంలో ఏర్పడిన గండ్లను పూడ్చకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తోపుచర్ల, కుక్కడం, పుచ్చకాయలగూడెం, గంద్రవానిగూడెం, మొల్కపట్నం, మంగాపురం, సల్కునూరు గ్రామాల పరిధిలో పలుచోట్ల పంటలు ఎండిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# బోనస్.. అందేనా.. ?

**- వనపర్తి జిల్లాలో రూ.47కోట్లు పెండింగ్**

**- సర్కారు కొన్నది అరకొర ధాన్యమే..**

**- కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం**

**- సగం ధాన్యం వర్షార్పణం**

**- రెండు నెలలుగా ఊసే లేదు**

**- నిరాశలో 17వేల మంది రైతులు**

**- నిధులు రాగానే వేస్తాం : జిల్లా పౌరసరఫరాల శాఖ డీఎం జగన్‌మోహన్**



సత్యమేవ జయతే - వనపర్తి వనపర్తి : సన్నరకం సాగు చేస్తే మద్దతు ధరతో పాటు రూ.500ల బోనస్ ఇస్తామంటూ ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ సర్కారు రైతులకు ఎగనామం పెట్టింది. సీఎం, మంత్రులు బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పారని రైతులు మండిపడుతున్నారు. వనపర్తి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరినా డబ్బులు అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ధాన్యం విక్రయాల వెంటనే రెండు, మూడు రోజుల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పడమే కానీ.. అమలు కావడం లేదు. రైతులు వీటి కోసం నెలల తరబడి ఎదురు చూసే పరిస్థితి నెలకొన్నది. జిల్లాలో 2లక్షల 65వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను యాసంగిలో ఐకేపీ, పీఏసీసీఎస్, మెప్మాల ద్వారా కొనుగోలు చేశారు. రెండు నెలల నుంచి కొనుగోలు ప్రక్రియ జరుగుతుండగా, ఒకటి, రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లను నిలిపివేయనున్నారు.

సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం వాటిని అందించడంలో మాట నిలబెట్టుకోవడం లేదు. ఇప్పటి వరకు జిల్లాలో 17 వేల మంది రైతులు సన్నరకం వడ్లను ప్రభుత్వానికి విక్రయించారు. ఈ రైతుల నుంచి దాదాపు 97వేల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేశారు. అ యితే.. వీరిలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు రాలేదు. దాదాపు రూ.47 కోట్ల బోనస్‌ను ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది. వానకాలం సీజన్‌లో ఆలస్యంగా బోనస్ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు యాసంగి సీజన్‌లో ఒక్క రైతుకు బోనస్ ఇవ్వకపోవడంతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. మే నెలలో ధాన్యం అమ్ముకున్న రైతులు ఎప్పుడు బోనస్ పడుతుందంటూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదు.

- రెగ్యులర్‌గా ఇచ్చే డబ్బులకు అవస్థలే..

యాసంగిలో వరి ధాన్యం అమ్ముకున్న రైతులు ఒక్కొక్కరు ఒక్కొక్క కష్టాన్ని.. నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ సీజన్‌లో పడ్డంత ఇబ్బంది గతంలో ఎ ప్పుడూ చూడలేదని స్వయంగా రైతులే చెబుతున్నా రు. తూకం వేసిన అనంతరం లారీలు లేవని వారం రోజులు బ్రేక్, మిల్లులకు తరలించినా తర్వాత ధా న్యం సరిగా లేదని మరో 10 రోజులు నిలుపుదల, చివరకు అన్ని అయినా డబ్బులు ఇవ్వడంలో నరకం చూపెడుతున్నారని రైతులు లబోదిబోమంటున్నారు. బోనస్‌తోపాటు ధాన్యం అమ్మిన డబ్బులను కూడా పెండింగ్ పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి తక్ పట్టీలు రాకపోవడం.. మిల్లర్లు సహకరించకపోవడంతో రైతులకు వెంటనే అందాల్సిన డబ్బులు కూడా చేరడం లేదు. కాగా, బోనస్ సంగతి అటుంచితే.. జిల్లాలో రూ.80 కోట్లు రైతులకు అందాల్సి ఉన్నది.

- సర్కారు కొన్నది సగం ధాన్యమే..

జిల్లాలో యాసంగిలో 3.70 లక్షల మెట్రిక్ ట న్నుల వరి ధాన్యం లక్ష్యం పెట్టుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అనుకున్న మేర లక్ష్యాన్ని అందుకోలేక పోయింది. ఇందుకోసం ప్రభుత్వం 481 కొనుగోళు సెంటర్లను ఐకేపీ, పీఏసీసీఎస్, మెప్మాల నుంచి ఏ ర్పాటు చేసింది. ఇలా ఈ సెంటర్ల ద్వారా సగం ధా న్యం కూడా కొనుగోళ్లు చేయలేకపోయారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వ సెంటర్ల ద్వారా మొత్తం 2లక్షల 65వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. ప్రారంభంలో సెంటర్లు ప్రారంభించక రైతు లు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. మద్దతు ధరకు సమానంగా ప్రైవేట్‌లో కూడా వ్యాపారులు కొనుగోలు చేశారు. ప్రభుత్వానికి మిల్లర్ల సమస్య.. గోడౌన్ల కొరతలులాంటివన్ని కొనుగోళ్లలో సమస్యలను తెచ్చిపెట్టాయి. ఈ సమస్యల మధ్యలో ప్రైవేట్ వ్యాపారులు రంగంలోకి దిగారు. బోనస్‌కు ఎదురు చూడకుండా అధికశాతం రైతులు ప్రైవేట్ వారికే సన్నరకం ధాన్యాన్ని విక్రయించుకున్నారు. ఈ క్రమంలో ప్ర భుత్వ కొనుగోళ్ల లక్ష్యం సగానికి అటు.. ఇటుగా మిగిలిపోయాయి.

- ధాన్యం అమ్మి 26 రోజులైంది..

25 రోజుల కిందట సన్నరకం ధాన్యం గోపాల్‌పేట సింగిల్‌విండో కొనుగోలు కేంద్రంలో అమ్ముకున్న. బోనస్ డబ్బులు మాత్రం ఇప్పటి వరకు రాలేదు. 295 క్వింటాళ్ల ధాన్యం అమ్మిన. రూ.1,47,500 బోనస్ రావాలి. ఇంకా ఎన్ని రోజులు ఎదురు చూడాలి. యాసంగి సీజన్ పోయి వానకాలం సీజన్ వచ్చింది. అధికారుల చుట్టూ తిరిగినా ఇప్పుడు అప్పుడంటూ దాటవేస్తున్నారు. ఎవరు భరోసా ఇవ్వడం లేదు. సక్రమంగా ఇవ్వలేనప్పుడు చెప్పడమెందుకు, రైతులను ఇబ్బందికి గురిచేయడం ఎందుకు. సన్న రకం పెట్టాలని చెప్పింది మీరే, బోనస్ ఇస్తామన్నది మీరే. తీరా డబ్బుల వరకు వచ్చే సరికి నరకం చూపెడుతున్నారు.

%-

% గంటా రాంరెడ్డి, రైతు, గోపాల్‌పేట మండలం

- అసలు డబ్బులు కూడా రాలే..

నేను దొడ్డు వడ్లు అమ్ముకుని 15 రోజులైంది. ఇంత వరకు డబ్బులు రాలేదు. వడ్లు కొన్న కేంద్రం వాళ్లను అడిగితే వస్తాయి.. మా చేతుల్లో ఏమీ లేదంటున్నారు. సర్కారు వేసినప్పుడే డబ్బులు వస్తాయని చెబుతున్నారు. 45 క్వింటాళ్లు ఐకేపీ సెంటరులో అమ్మినా. డబ్బులు వస్తే.. అప్పులైనా కట్టుకుందామంటే రావడం లేదు. ఎప్పుడు వస్తాయో ఎవరూ చెప్పడం లేదు. ఎన్ని రోజులు ఎదురు చూడాలే. వడ్లు అమ్మినం కానీ.. డబ్బులు రావడం లేదు. ఏ పని చేసుకోవాలన్నా డబ్బులు కావాలే. మేం తెచ్చుకున్న చోట టైంకు డబ్బులు కట్టక పోతే మా మాటలు పోతున్నాయి. మమ్మల్ని అవస్థలు పెట్టడం సరికాదు. తొందరగా డబ్బులు వేసి మా బాధ తీర్చండి.

%-% శివమ్మ, మహిళా రైతు, కేతేపల్లి, పాన్‌గల్ మండలం

## గద్దర్ అవార్డు గ్రహీత మద్దాలి వెంకటేశ్వరరావుకు సన్మానం



సత్యమేవ జయతే - వనపర్తి వనపర్తి : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన చదువుకోవాలి అన్న సినిమాకు గద్దర్ అవార్డు వరించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. వననర్తి జిల్లా వాసికి తొలిసారి ఈ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలకు సంబంధించిన విద్యా బోధనపై మద్దాలి వెంకటేశ్వరరావు సామాజిక బాధ్యతతో చదువుకోవాలి పేరుతో సినిమాను నిర్మించారు.

ఈ మేరకు కనిమెట్ట గ్రామంలో వెంకటేశ్వరరావుకు సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాదం రాణి, భక్షి శ్రీధర్ రావు, మాజీ వార్డు సభ్యులు నందిపేట సురేష్ కుమార్ యాదవ్, మంద బాబు, దొడ్ల వెంకటరాముల యాదవ్మొగిలి సాయి కుమార్ యాదవ్, మెడమోని రామకృష్ణ, మద్దాలి హరినాథ్ రావు, మంద నరేందర్, మంద దేవరాజ్, మంద రాము, మద్దాలి రామకృష్ణారావు, వాకిటి ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ విజయేందిర బోయి

సత్యమేవ జయతే - మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా సోమవారం ఆమె జడ్చర్ల మండలం, పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు .భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్!

**- ఏటా రూ.50 వేల వరకు ఆదా**

**- ఉస్మానియా వర్సిటీ మహిళా హాస్టల్‌లో ఏర్పాటు**

**- ఎల్‌పీజీ, వంట చెరకు వాడకానికి స్వస్తి**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ :వండుకుని తినగా మిగిలిన ఆహార వ్యర్థాలనే గ్యాస్‌గా మార్చి వంట చేస్తున్నారు. ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్ ఉత్పత్తి చేసి ఏకంగా 400 మందికి సరిపడా ఆహారాన్ని వండుతున్నారు. ఎల్పీజీ గ్యాస్, వంట చెరకుకు అయ్యే దాదాపు రూ. 50 వేల ఖర్చును ఆదా చేస్తున్నారు. ఈ వినూత్న పద్ధతిని ఉస్మానియా యూనివర్సిటీలోని మహిళల హాస్టల్‌లో వినియోగిస్తున్నారు. మహిళల మెస్‌లో వంట చేయడానికి ఆరు నెలలుగా ఆహార వ్యర్థాలతో తయారు చేసిన బయోగ్యాస్‌నే వాడుతున్నారు.

ఖర్చుతో పాటు యూనివర్సిటీ పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నారు. ఈ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పునాది పడింది. యూనివర్సిటీలోని అప్పటి అధికారులు ప్రతిపాదనలు చేసి, పనులు పూర్తి చేసి 2024 డిసెంబర్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ బయోగ్యాస్ ప్లాంట్ వందలాది మంది విద్యార్థులకు పర్యావరణహితమైన ఆహారాన్ని వండి వడ్డించేందుకు దోహదపడుతున్నది.

- ప్లాంట్ ద్వారా 300 నుంచి 400 మందికి వంట

బయోగ్యాస్ ప్లాంట్ నుంచి వచ్చే గ్యాస్‌ను వినియోగించేందుకు వంట గదుల్లో ప్రత్యేకమైన బయోగ్యాస్ స్టవ్‌లను ఏర్పాటు చేశారు. ప్లాంట్ నుంచి నేరుగా స్టవ్‌కి గ్యాస్ సరఫరా అవుతుంది. దీని ద్వారా నిత్యం 300 మంది నుంచి 400 మంది విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని వండుతున్నట్లు ఉమెన్స్ హాస్టల్ డైరెక్టర్ కల్యాణలక్ష్మి తెలిపారు. ఈ బయో గ్యాస్ ద్వారా ఎల్‌పీజీ, వంట చెరకుకు అయ్యే రూ. 40 వేల నుంచి రూ.50 వేలను ఆదా చేస్తున్నామని వెల్లడించారు. హాస్టల్‌లోని ఒక కిచెన్‌లో నెలకు 19 గ్యాస్ సిలిండర్లు వాడేవారు. అదేవిధంగా 13.34 టన్నుల వంట చెరకును వినియోగించేవారు. ప్రస్తుతం పూర్తిగా ఈ ప్లాంట్ నుంచి వచ్చిన బయోగ్యాస్‌నే వాడుతున్నారు. ప్లాంట్ వినియోగంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి క్యాంపస్ వాతావారణం పూర్తిగా మారిపోయిందని ఆమె చెప్పారు.

గత అక్టోబర్ వరకు ఆహార వ్యర్థాల తొలగింపు ఒక సవాలుగా ఉండేదన్నారు. కొన్ని చోట్ల వ్యర్థాల వల్ల దుర్వాసన వెదజల్లేదని చెప్పారు. తీసుకెళ్లేవారు పూర్తిస్థాయిలో తొలగించకపోవడం వల్ల ఆ పరిస్థితి ఏర్పడేదని, ఇప్పుడు ఎలాంటి దుర్వాసన లేకుండా క్యాంపస్ ఆహ్లాదంగా ఉందన్నారు. ఇప్పుడు ఆహార వ్యర్థాల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ బయోగ్యాస్ ప్లాంట్లను అన్ని యూనివర్సిటీల హాస్టళ్లలో ఏర్పాటు చేస్తే ఎల్‌పీజీ, వంట చెరకు వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేయవచ్చని చెప్పారు. మెన్స్ హాస్టల్‌లో కూడా ఇలాంటి బయో గ్యాస్‌ను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

- బయోగ్యాస్ తయారీ ఇలా..

యూనివర్సిటీలోని ఉమెన్స్ హాస్టల్ పరిసరాల్లో ఆహార వ్యర్థాల బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా రోజూ రెండు టన్నుల తడి ఆహార వ్యర్థాను ప్రాసెస్ చేస్తున్నారు. ముందుగా యూనివర్సిటీల్లోని అన్ని మెస్‌ల నుంచి ఆహార వ్యర్థాలను ఎలక్ట్రిక్ వాహనం ద్వారా డబ్బాల్లో సేకరిస్తారు. వాటిని ప్లాంట్ వద్దకు తీసుకొచ్చి తూకం వేసి సార్టింగ్ టేబుల్‌కు చేరుస్తారు. అక్కడ ఆహార వ్యర్థాలను క్రషర్‌లో వేసి చూర్ణం చేస్తారు. ఆ చూర్ణాన్ని స్లర్రీతో కలిపి డైజెస్టర్ ట్యాంకుకు పంపిస్తారు.

డైజెస్టర్ ట్యాంక్‌లోకి చేరుకున్న వ్యర్థాల చూర్ణం పూర్తిగా డైజెషన్ అవుతుంది. ఇందులోంచి బయోగ్యాస్ ఏర్పడుతుందని ప్లాంట్ ఆపరేటర్ చెబుతున్నారు. ఇది ట్రాప్ స్క్రబ్బర్ ద్వారా హైడ్రోజన్ సల్ఫైడ్‌తో పాటు తేమను గ్రహిస్తుంది. ఈ మొత్తం ప్రాసెస్‌లో 60 శాతం మిథేన్ మిశ్రమం శుద్ధి అవుతుంది. శుద్ధి చేసిన మిథేన్‌ను బయోగ్యాస్ నిల్వచేసే బెలూన్‌లకు పంపిస్తారు. అక్కడి నుంచి పైప్ సిస్టం ద్వారా హాస్టల్ వంటగదికి సరఫరా చేస్తారు. దీని వినియోగం వల్ల నెలకు 85 టన్నుల కార్బన్ ఉద్గారాలు వెలువడకుండా నిరోధిస్తున్నారు.

## మహవీర్ హాస్పిటల్ లో మెడికల్ కళాశాల విద్యార్థుల నిరసన.




. సత్యమేవ జయతే వికారాబాద్. జిల్లా.. మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్లు గ్రాడ్యుయేట్లు విద్యార్థులు నిరసన చేపట్టారు కళాశాల యాజమాన్యం స్కాలర్ షిప్ నాలుగు నెలలుగా ఇవ్వడం లేదని వాపోయారు జీవో నెంబర్ 59 న్ ఎంసీ ప్రకారం సర్జన్ లకు 25906 పోస్ట్ గ్రాడ్యుయేట్ 58289 చెల్లించాలని డిమాండ్ చేశారు.వికారాబాద్ మహావీర్ హాస్పిటల్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు ఈ ధర్నా కార్యక్రమం లో మెడికల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఫార్ములా ఈ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఏసీబీ విచారణ నేపథ్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్‌కు మద్దతుగా తెలంగాణ భవన్‌కు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, అందుకే బీఆర్ఎస్ పార్టీ నాయకులపైన కేసులు పెట్టి విచారిస్తుందని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా న్యాయస్థానాల్లో న్యాయం కోసం పోరాడుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న, రాము యాదవ్, ఏకే మురుగేష్ , అనిల్ కిషోర్, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, భాగ్యానంద్, సత్యనారాయణ, ఉస్మాన్, ఉపేందర్, నరేందర్ రెడ్డి, డోలీ రమేష్ , ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాసులు, శరణ్ గిరి, సురేష్, హేమంత్ పటేల్, చిందం శ్రీనివాస్, అరుణ్ రావు, నర్సింగ్ రావు, వాసు,సాయి గౌడ్, సుమన్ గౌడ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి




సత్యమేవ జయతే - షాద్‌నగర్ షాద్‌నగర్ : ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయిస్తున్న నారాయణ, మేధా పాఠశాలలను సోమవారం తనిఖీ చేసి పాఠశాల ముందు నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్, టై బెల్టులు విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలల్లోని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్ వంటి వస్తువులను తప్పకుండా తమ వద్దనే కొనాలని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు చెప్పడం సరికాదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కుమ్మరిగూడలో తాగునీటి గోస.. నాలుగు రోజులుగా భగీరథ నీళ్లు బంద్!



సత్యమేవ జయతే - షాబాద్‌షాబాద్ : రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు కాలిపోవడంతో పాటు, మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగునీటి కోసం బిందెలు పట్టుకొని ప్రజలు ట్యాంకర్ల వద్దకు పరిగెత్తుతున్నారు. గ్రామానికి వచ్చిన నీటి ట్యాంకర్ ఒక ఇంటికి రెండు బిందెలు చొప్పున నీటిని అందిస్తుండటంతో తమకు నీరు సరిపోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ హయంలో ఏనాడు కూడా ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడలేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం తాగునీటి బాధలు తప్పడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామంలో తాగునీటి సరఫరా బోర్లను మరమ్మత్తులు చేయించాలని.. తాగునీటి ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## గాడిద పాలకు భలే డిమాండ్.. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వచ్చి సంగారెడ్డి జిల్లాలో వ్యాపారం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : గంగి గోవుపాలు గరిటెడైనను చాలు.. కడివడైననేమి కరము పాలు.. ఇది ఒకప్పుడు అందరూ చదువుకున్న పద్యపాదం. ఆవు పాల ముందర గాడిద పాలు ఎందుకూ పనికిరావని దీని అర్థం. అయితే పరిస్థితి ఇప్పుడు మారిపోయింది. ఆవుపాల కంటే కూడా గాడిద పాలకే ఎక్కువ డిమాండ్ వచ్చింది. పిల్లల దగ్గు, ఆయాసం తగ్గడానికి వీటిని వినియోగిస్తుండడంతో లీటరు పాలు రూ.2 నుంచి 5 వేల వరకు పలుకుతున్నాయి. పది మి.లీ. పిల్లలకు తాగిస్తే దగ్గు, ఆయాసం, ఆకలి లేకపోవడం వంటి వ్యాధులు నయమవుతాయని గ్రామీణుల నమ్మకం. దీంతో 10 ఎంఎల్ పాలు రూ.100 నుంచి రూ.120 పలుకుతున్నాయి.కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలంగాణకు చెందిన పలువురు గాడిద పాల వ్యాపారులు సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని పలు గ్రామాల్లో తిరుగుతూ వ్యాపారం చేస్తూ కనిపించారు. చిన్న పిల్లలు ఉన్న ఇళ్ల దగ్గరకు వెళ్లి వాటిని విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌కు చెందిన గాడిద పాల వ్యాపారి గంగా మాట్లాడుతూ.. ఊరూరు తిరుగుతూ గాడిద పాలు అమ్ముతున్నానని చెప్పారు. ఆ విధంగా గోనెగండ్లకు వచ్చినట్టు తెలిపాడు. తనతోపాటు కర్ణాటక, తెలంగాణలకు చెందిన మరికొంతమంది మండలంలోని పలు పల్లెల్లో పాలు విక్రయిస్తున్నట్టు వెల్లడించాడు. ఈ పాలు చిన్నపిల్లలకు ఎంతో ఆరోగ్యాన్నిస్తాయని, ఒక్క గాడిద రోజుకు 200 ఎంఎల్ నుంచి 250 ఎంఎల్ పాలు ఇస్తుందని తెలిపాడు.

## క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక.. షెడ్యూల్ ఇదే



సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో చేరడానికి ఈ నెల 19 నుండి 25 వరకు మండల స్థాయి ఎంపిక కొనసాగుతుందని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణవ్యాప్తంగా హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని పాఠశాలల్లో చేరడానికి విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక కొనసాగుతుందన్నారు. మండల స్థాయి ఎంపిక ఈ నెల 19 నుంచి పాపన్నపేట ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తామన్నారు.8 నుంచి 9 సంవత్సరాల వయసు గలవారు ఈ పాఠశాలల్లో చేరడానికి అర్హులని ఆయన వెల్లడించారు. మిగతా వివరాలకు మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, 8500200859, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ ఫోన్ 9010735121 నెంబర్లలో సంప్రదించాల్సిందిగా వారు సూచించారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



సత్యమేవ జయతే - ఇబ్రహీంపట్నంఇబ్రహీంపట్నం : రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి%ౌ%అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.

రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

- ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

- వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో

వెదజల్లటం రైతుకు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

## హామీలు నెరవేర్చంలో రేవంత్ సర్కార్ విఫలమైంది : ఎమ్మెల్యే మాణిక్యరావు



సత్యమేవ జయతే - జహీరాబాద్ జహీరాబాద్ : ఎన్నికల్లో చేతగాని హామీలు ఇచ్చి పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపై కేసులు నమోదు చేయడం పట్ల జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్యరావు మండిపడ్డారు. సోమవారం ఈ ఫార్ములా కేసులో సిబిఐ ఎదుట హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ కావాలనే ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికించి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.

ఫార్ములా %-% ఈ రేసు కేసులో మళ్లీ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం సరికాదన్నారు. ప్రతిపక్ష నాయకులపై పెట్టే కేసులపై ఉన్న శ్రద్ధ ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెడితే బాగుంటుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్ రావడం ఖాయమన్నారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, నాల్కల్ మండల మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహియుద్దీన్, మాజీ ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, మొగుడంపల్లి మండల పార్టీ జనరల్ సెక్రెటరీ గోపాల్, జహీరాబాద్ మండల బీసీల అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ సర్పంచ్ లు బస్వరజ్ ,ప్రభు పటేల్ నాయకులు ప్రవీణ్ కుమార్, అశోక్ పాటిల్, రాథోడ్ భీమ్రావు నాయక్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా పత్తి, మొక్కజొన్న పంటల సాగు.. వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపులు



సత్యమేవ జయతే - సిద్దిపేట సిద్దిపేట : నైరుతి రుతుపవనాలు వస్తాయని భావించిన రైతాంగం ముందస్తుగా వివిధ పంటలను సాగు చేశారు. ఇందులో భాగంగానే పత్తి, మొక్కజొన్న పంటలను రైతులు ముందస్తుగా వేశారు. అయితే వర్షాలు విస్తారంగా కురుస్తాయని భావించిన రైతులు వర్షాలు లేకపోవడంతో దిగాలు చెందుతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు ముందస్తు విత్తనాలు నాటారు. ప్రతీ రోజు వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు.నీటి వనరులు ఉన్న రైతులు డ్రిప్పు, స్పింకర్ల ద్వారా పంటలను దక్కించుకోవడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. నీటి దరువు లేని రైతులు వర్షాలపైనే ఆధారపడి ప్రతి నిత్యం వర్షం కురుస్తుందని ఆశతో ఉన్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో అధిక శాతం పత్తి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తూ వస్తున్నారు. అయితే వర్షాలు ముందస్తుగా మురిపించడంతో విత్తనాలు వేసిన రైతులు%ౌ% ఇప్పటివరకు విత్తనాలు మొలకెత్తకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.రెండు రోజుల్లో వర్షాలు కురిస్తే వేసిన పంటలు మొలకెత్తుతాయని రైతులు ఎంతో ఆశాభావంతో ఉన్నారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు కురువాలని రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. వర్షాలు కురవకపోతే పెట్టిన పెట్టుబడులు రావని.. మళ్లీ విత్తనాలు వేయాల్సిన పరిస్థితి వస్తుందని.. దీంతో రైతులకు మరింత భారంగా మారుతుందని వివిధ గ్రామాల రైతులు వాపోయారు. రెండు రోజుల్లో వర్షాలు కురుస్తాయో లేదో వేచి చూడాల్సిందే.

## బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు.. నర్సాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన



సత్యమేవ జయతే - నర్సాపూర్ నర్సాపూర్ : స్కూల్‌కు వెళ్లేందుకు బస్సు సదుపాయం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డెక్కారు. గతంలో మూడు బస్సులు ఉండగా.. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క బస్సు కూడా నడపకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామ సమీపంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలకు వస్తుంటారు. దీంతో నర్సాపూర్ నుంచి జక్కపల్లి మోడల్ స్కూల్ వరకు ఉదయం మూడు బస్సులు, సాయంత్రం బస్సులు నడిచేవి. కానీ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క బస్సు కూడా నడపలేదు. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వారు బైఠాయించి ఆందోళనకు దిగారు.

నర్సాపూర్ నుంచి మోడల్ స్కూల్ వరకు బస్సు సర్వీసులను నడిపించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించిన నినాదాలు చేశారు. దీంతో చాలాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. బస్సు సౌకర్యం గురించి డిపో మేనేజర్‌ను అడిగితే.. ఈ నెల 20వ తేదీ తర్వాత వేస్తామని చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్సై జగన్నాథంతో తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల అధిక డబ్బులు వెచ్చించి ఆటోల్లో వెళ్లాల్సి వస్తుందని.. డబ్బులు పెట్టలేని వారు ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డిపో మేనేజర్‌తో ఎస్సై జగన్నాథం మాట్లాడి రేపటి నుంచే బస్సు సర్వీసులు నడిపించాలని సూచించారు. దీనికి డిపో మేనేజర్ ఒప్పుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సమ్మె విరమించారు.

# అత్యుత్సాహం.. కస్టమర్లను బలవంతంగా పంపించేసి.. నిలోఫర్ కేఫ్‌ను మూసివేసిన పోలీసులు

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్‌లో పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు.

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారు.

నిలోఫర్ కేఫ్‌లో ఛాయ్ తాగుతున్న వారిని బలవంతంగా బయటకు పంపించేశారు. అనంతరం కేఫ్‌ను మూసివేశారు. దీన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాను కూడా అక్కడి నుంచి పంపిచేశారు. అలాగే కేఫ్ సమీపంలో కనిపించిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.






# సందగిరి వద్ద ప్రమాదకరంగా ఎస్సారెస్పీ వెంతెన.. భయాందోళనలో వాహనదారులు



సత్యమేవ జయతే - జగిత్యాల జగిత్యాల : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నందగిరి గ్రామ సమీపంలోని పెగడపల్లి- కరీంనగర్ ప్రధాన రోడ్డుపై ఉన్న ఎస్సారెస్పీ కాలువ వెంతెన ప్రమాదకరంగా మారింది. దీంతో వహనదారులు ఈ వంతెనపై ప్రయాణం అంటేనే తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఎస్సారెస్పీ కాలువపై సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ వంతెన శిథిలావస్థకు చేరుతోంది. వంతెనపై మిషన్ భగీరథ నీటితో పాటు వర్షపు నీళ్లు, ఇసుక నిలుస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అలాగే వంతెనకు చెందిన ఒక వైపు సిమెంట్ రెయిలింగ్ సగం మేర కూలిపోవడంతో పాటు వంతెనపై రాళ్లు, కంకర తేలడం పైన ఉన్న ఇసుక, నీళ్ల వల్ల వాహనాలు ప్రమాదవశాత్తు జారిపోయి కాలువలో పడే ప్రమాదం ఉండటంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. పెగడపల్లి మండల కేంద్రం నుండి గంగాధరతో పాటు కరీంనగర్ కు వెళ్లేందుకు వాహనదారులకు ఇది ప్రధాన రహదారి కావడంతో, ఈ డబుల్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి, ఎస్సారెస్పీ కాలువకు వంతెనకు మరమ్మత్తు పనులు చేపట్టి, ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే




.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ సమస్యలను దరఖాస్తు రూపంలో సమర్పించాలని, అధికారులు తప్పకుండా సమస్యలు పరిష్కారం చేస్తారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బుచ్చయ్య. మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూముల సమస్యలు పరిష్కరించుకోవాలి.. డూప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్




సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా. మండల్. మోమిన్ పేట్.దేవరంపల్లి గ్రామం: భూ భారతి పేరుతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని పెండింగ్ లో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. దేవరంపల్లి లో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులు నుంచి వారికి ఉన్న భూ సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో చాలా కాలంగా రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల భూముల సమస్యల పరిష్కారానికి భూ భారతి కార్యక్రమంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని ఈ సదస్సులను వినియోగించుకుంటూ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకుని బాధితుల భూములకు సర్వహక్కులు పొందేందుకు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్పల్లి, వ్యవసాయ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్, ఆర్ ఐ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి బాల్ రాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ సీరియస్!




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలపై పొంగులేటి ప్రకటన చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. కేబినెట్‌లో చర్చించాల్సిన అంశాలను మీడియా ముందు ఎలా మాట్లాడతారని అసహనం వ్యక్తం చేశారు.

ఒకరి మంత్రిత్వ శాఖ అంశంపై వేరొకరు మాట్లాడటం సరికాదని మహేశ్‌కుమార్ గౌడ్ హితవుపలికారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలపై మాట్లాడేటప్పుడు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

కాగా, ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందని, కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నాడు అన్నారు. సోమవారం నిర్వహించే మంత్రివర్గ సమవేశంలో చర్చించిన తర్వాత ఎన్నికల తేదీపై స్పష్టం వస్తుందని చెప్పారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రిజర్వేషన్లకు అనుగుణంగా గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామని తెలిపారు. నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ వస్తుందని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఈ జిల్లాల్లో వర్షాలు.. హెచ్చరించిన వాతావరణశాఖ



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలో వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడుతాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది.

గురువారం ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు పడుతాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు పడుతాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో మహబూబాబాద్, నల్గొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైంది. ఆయా జిల్లాల్లో రెండు నుంచి మూడు సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీజీడీపీఎస్ పేర్కొంది.

## చెరువు కట్ట ధ్వంసం చేసిన చర్యలు తీసుకోవాలి.. పురుగుల మందుతో కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన




సత్యమేవ జయతే - జగిత్యాల్ జగిత్యాల్ : చెరువు కట్ట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ కొడిమ్యాల గ్రామ రైతులు పురుగుల మందు డబ్బాలతో కలెక్టరేట్ ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. చెరువుకట్ట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకుంటే తమకు చావే గతి అని, పురుగులమందే మాకు దిక్కు అని అన్నారు. కొడిమ్యాల గ్రామం కొండాపూర్ శివారులోని బురుకుంట కట్ట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రైతులు పూల మందు డబ్బాలతో తమ నిరసన వ్యక్తం చేశారు. గత ఏడు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న తమను పట్టించుకోవడంలేదని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. ఎట్టకేలకు మీ ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు కట్ట మరమ్మతులు చేసేందుకు వచ్చినప్పుడు కట్ట ధ్వంసం చేసిన వ్యక్తి కట్ట మీరు మరమ్మతులు చేస్తే పురుగుల మందు తాగి చస్తానని బెదిరించడంతో అధికారులు తిరిగి వెళ్లారు.

ఒక్కరిద్దరి కోసం మిగతా రైతుల నోట్లో మట్టి కుడతారంటూ అన్నారు. కాగా ఈ విషయమై %ూ×, =ఖూ, ూ=ూా జుజు, ఖూా% కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. అధికారులు ఇద్దరి కోసం పదిమంది రైతులకు అన్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను దృష్టిలో పెట్టుకొని తమకు న్యాయం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

సత్యమేవ జయతే



## వికారాబాద్ మహవీర్ మెడికల్ కాలేజీలో చదువుతూనా పీజీ, హౌస్ సర్జన్ డాక్టర్స్ కు నాలుగు నెలల పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదలచేసి వెంటనే ఇవ్వాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్...



సత్యమేవ జయతేవికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మహావీర్ మెడికల్ కాలేజీలో చదువుతూనా పోస్ట్ గ్రాడ్యువేట్,హౌస్సర్జెన్ డాక్టర్లకు నాలుగు నెలలు గా స్కాలర్ షిప్స్ రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చివరికి డాక్టర్లు కళాశాల ముందు ధర్నాలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, మరియు ఈ ప్రభుత్వం వెంటనే మహావీర్ మెడికల్ కాలేజీ యాజమాన్యం తో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించాలని సిపిఎం వికారాబాద్ జిల్లా కమిటీ ప్రభుత్వనికి డిమాండ్ చేశారు.

## వికారాబాద్ పట్టణం లో బేకీరి లను తనిఖీ చేసిన వికారాబాద్ టౌన్ సానిటరీ ఇన్స్పెక్టర్ యేసు దాస్...






సత్యమేవ జయతే.. వికారాబాద్ జిల్లా... వికారాబాద్ పట్టణం లో ఉన్న పలు బేకరీ పదార్థాలు తయారీ కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వయించడం జరిగింది. ఇట్టి తనిఖీ గడువు ముగిసిన పదార్థాలు అమ్మడం మరియు పరిశుభ్రత పాటించకపోవడం వంటి కారణాలతో నైస్ బేకరీ ,స్వాతి ఫుడ్స్ ,సుందర్ ఫుడ్స్ వారికి మొత్తం రూ 10,700/- లు జరిమానా విధించడం జరిగింది.ఇట్టి తనిఖీ లో ,ఎన్వైరల్మెంటల్ ఇంజనీర్ -శ్రీనివాస్ మరియు జవాన్ -రాజు పాల్గొనడం జరిగింది..

### వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు....





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా అనంతగిరిలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్థానిక న్యూ గంజిలో గల శ్రీ శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమాలు అనంతరం స్థానిక సత్య భారతి ఫంక్షన్ హాల్ లో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించినటువంటి వివిధ పార్టీల నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుధాకర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక బీజేఆర్ చౌరస్తా వద్ద గజమాలతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా బీజేఆర్ చౌరస్తా నుండి సత్య భారతి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ప్రజా నాయకుడైన సుధాకర్ రెడ్డి గారికి వారి జన్మదిన సందర్భంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సుధాకర్ రెడ్డి గారు పట్టణ కాంగ్రెస్ నాయకులకు మరియు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు ఇన్చార్జిలు, కుటుంబ సభ్యులు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూముల సమస్యలు పరిష్కరించుకోవాలి..తహసీల్దార్ లక్ష్మి నారాయణ...

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ మండలం పులుమద్ది బురుగుపల్లి లో రెవెన్యూ సదస్సులలో భారీగా దరఖాస్తులు. వచ్చాయి. పుల్ మద్ధి లో 116. బూరుగుపల్లి లో 44.మొత్తం 160 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ లక్ష్మి నారాయణ అన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ పెండింగ్ మ్యూటీషన్ భూ భారతి పేరుతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని పెండింగ్ లో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి వారికి ఉన్న భూ సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు.. గ్రామాలు, పట్టణాల్లో చాలా కాలంగా రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల భూముల సమస్యల పరిష్కారానికి భూ భారతి కార్యక్రమంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని ఈ సదస్సులను వినియోగించుకుంటూ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకుని బాధితుల భూములకు సర్వహక్కులు పొందేందుకు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ ఆర్ ఐ నరేష్ సంజయ్ సిబ్బంది కృష్ణ ప్రవీణ్ సుదర్శన్ సరోజ అధికారులు పాల్గొన్నారు..



## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనరసింహా ను మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ ఉపాధ్యక్షుడు





౦-పట్లోల సంగమేశ్వర్ సత్యమేవ జయతే :వట్పల్లి 16జూన్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వెల్లి గ్రామనికి చెందిన మాజీ స్కోర్ చైర్మన్ పట్లోల సంగమేశ్వర్ ఇటీ వల టిపిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పట్లోల సంగమేశ్వర్ ఈ రోజు మంత్రి క్వార్టర్స్ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతోఘనంగా సన్మానం చేసి, పుష్పగుచ్చం ఇచ్చి నాకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో పట్లోల పరమేశ్వర్, మధు, బస్వరాజు తదితరులు పాల్గొన్నారు

## రైతుల అభివృద్దే లక్ష్యం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం



సత్యమేవ జయతే – రాజాపూర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రారంభించిన "రైతు మనోభావాల అధ్యయనం" కార్యక్రమంలో భాగంగా, నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండల రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో అత్యధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు హాజరై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.

## బీజేపీ నూతన కార్యాలయన్ని ప్రారంభించిన్న. ఎంపీ డీకే అరుణ



సత్యమేవ జయతే – రాజాపూర్ మండలం, జడ్చర్ల నియోజకవర్గం, మహబూబ్ నగర్ జిల్లా,
రాజాపూర్ మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బీజేపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన్న ఎం పీ డీకే అరుణ. అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
డీకే అరుణ మాట్లాడుతూ"లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధం కండి"
- త్వరలో లోక్ బాడీ ఎన్నికలకు నోటిఫికేషన్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.హా
- ఇప్పటికే ఈ నోటిఫికేషన్ రావాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, స్వార్థ రాజకీయాలతో ఆలస్యం అయ్యాయి.హా
- ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.హా
- బీజేపీ కార్యకర్తలు లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధం కావాలి.హా
- మండలాలు, గ్రామాల పరిధిలో ప్రజల్లోకి వెళ్లాలి.హాహా
- సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకం కావాలి.హాహా
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి.

## ఉగ్రదాడి తర్వాత.. కశ్మీర్‌లో తెరుచుకున్న పర్యాటక ప్రదేశాలు

ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి కాశ్మీర్ లోయలోని పర్యాటక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. గతంలో మాదిరిగా ప్రస్తుతం పర్యాటకుల రావడంలేదని స్థానికులు చెబుతున్నారు. ఈనెల 17 నుంచి మూసీవున్న ప్రాంతాలను తిరిగి పర్యాటకుల సందర్శనార్థం అనుమతిస్తే కొంత మేర పరిస్థితి మెరుగవుతుందని అక్కడి స్థానికులు, చిరు వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేశారు.%జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తరువాత అక్కడి పర్యాటక ప్రదేశాలన్నీ మూతపడ్డాయి. భద్రతా చర్యల కారణంగా మూసివేసిన పర్యాటక ప్రాంతాలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మళ్లీ తెరిచింది. దాదాపు రెండు నెలల తర్వాత పహల్‌గామ్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ కనిపిస్తోంది. రహదారులపై వాహనాలు తిరుగుతున్నాయి. మార్గమధ్యంలో ప్రజలు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సెల్ఫీలు దిగుతున్నారు. పహల్గాంతో సహా చుట్టు పక్కల ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరిగింది. పర్యాటకుల రద్దీతో పలు చోట్ల వాహనాల రద్దీ ఏర్పడింది. పర్యాటక శాఖ పునరుద్ధరణకు చర్యలు వేగవంతం చేసింది.అయితే, జమ్మూ-కశ్మీర్‌లో ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఎప్పుడూ పర్యాటకులతో రద్దీగా ఉండేది. అక్కడి స్థానికులు దాదాపు టూరిజం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ, ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి కాశ్మీర్ లోయలోని పర్యాటక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. గతంలో మాదిరిగా ప్రస్తుతం పర్యాటకుల రావడంలేదని స్థానికులు చెబుతున్నారు. ఈనెల 17 నుంచి మూసీవున్న ప్రాంతాలను తిరిగి పర్యాటకుల సందర్శనార్థం అనుమతిస్తే కొంత మేర పరిస్థితి మెరుగవుతుందని అక్కడి స్థానికులు, చిరు వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## హర్యానా మోడల్ దారుణ హత్య.. కాలువలో కనిపించిన మృతదేహం..





జూన్ 15 ఆదివారం రాత్రి శీతల్ మృతదేహాన్ని గుర్తించారు పోలీసులు. సోనిపట్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ ఆసుపత్రికి పోస్ట్ మార్టం కోసం పంపారు. స్థానిక సివిల్ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం కోసం పంపారు. హత్య వెనుక ఉన్న కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.
హర్యానా మోడల్ దారుణ హత్య.. కాలువలో కనిపించిన మృతదేహం..
హర్యానాలో రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయిన మోడల్ శీతల్ అలియాస్ సిమ్మీ చౌదరి శవమై కనిపించింది. హర్యానాలోని సోనిపట్‌లోని ఖారో□డా ప్రాంతంలో శీతల్‌ను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. దుండగులు శీతల్‌ని గొంతు కోసి చంపారు. ఖండా గ్రామానికి సమీపంలోని ఓ కాలువలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఆమె చేతులు, ఛాతీపై ఉన్న పచ్చబొట్లు ఆధారంగా ఆమెను పోలీసులు గుర్తించారు. శీతల్ హర్యాన్వి మ్యూజిక్ వీడియోలలో పనిచేసేది. ఆమె తన సోదరి నేహాతో కలిసి ఖలీలా మజ్రాలో నివసిస్తోంది.ఈ క్రమంలోనే జూన్ 14న మ్యూజిక్ వీడియో షూట్ కోసం అహర్ గ్రామానికి వెళ్లింది. ఇంటికి తిరిగి రాలేదని శీతల్ సోదరి నేహా గతంలో పానిపట్‌లోని మట్లౌడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జూన్ 15 ఆదివారం రాత్రి శీతల్ మృతదేహాన్ని గుర్తించారు పోలీసులు. సోనిపట్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ ఆసుపత్రికి పోస్ట్ మార్టం కోసం పంపారు. స్థానిక సివిల్ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం కోసం పంపారు. హత్య వెనుక ఉన్న కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.అయితే, జూన్ 14న షూటింగ్ కోసం ఇంటి నుండి వెళ్లిన శీతల్‌ను అక్కడ ఆమె ప్రియుడు కలిసినట్టుగా కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అతడే తమ కుమార్తెపై దాడి చేశాడని ఆరోపించారు. శీతల్ మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తీరికగా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

**ఎందుకు వస్తుంది?**

ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

**అస్థిరతే కారణమా?**

కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

**ఎలా వ్యాపిస్తుంది?**

వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

ఎలా నిర్ధారిస్తారు?

వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తింవచ్చు. ఇందుకోసం సాధారణ పెథొలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.

**చికిత్స ఏంటి?**

నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.

**లక్షణాలు**

- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగుసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.



**ఈ నొప్పితో వేరే సమస్యలు**

-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.

-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడె డిస్క్ అంటారు.

-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్ల వలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.

-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.



# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మొయిటల్, యాగ్జిలరీ, స్పినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:

అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రికోస్రాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.

-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.

-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.

-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.

-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



# ది బెస్ట్ హెరిటేజ్ సిటీ.. బుడాపెస్ట్

**స్విట్జర్లాండ్ రాజధాని జ్యూరిక్ నుంచి బుడాపెస్ట్ వరకు రైలు మార్గంలో సాగిన మా ప్రయాణం.. దారిపొడవునా మంచుదుప్పటి కప్పుకొన్న యూరప్ పట్టణాలను, పల్లెలనూ దాటుకుంటూ హంగరీ రాజధానికి చేరుకుంది. ఆ వారసత్వ నగరంలో.. అడుగడుగునా అద్భుతాలే! యూరప్ మొత్తంలో అత్యంత సాంస్కృతిక వైవిధ్యం, గొప్ప చరిత్ర కలిగిన నగరం హంగరీ రాజధాని బుడాపెస్ట్. యూరప్ ఖండం నడిమధ్యన ఉన్న బుడాపెస్ట్ నిజానికి 1873లో మూడు నగరాలు (బుడా, ఓబుడా, పెస్ట్) కలిస్తే ఏర్పడింది. బుడా ఓ కొండమీద ఉంటుంది. డాన్యూబ్ నదికి ఆవల ఉన్న పెస్ట్, ఓబుడా కొంతమేర మైదాన ప్రాంతాలు. గడచిన శతాబ్దకాలంలో రెండు ప్రపంచ యుద్ధాలలో తీవ్రంగా నష్టపోయిన హంగరీ అటు నాజీయిజం నుంచి ఇటు కమ్యూనిజం మీదుగా క్యాపిటలిజం వరకూ అన్ని ఇజాలనూ చవిచూసింది. భిన్నధ్రువాల మధ్య నలిగిపోతూ కష్టనష్టాలకు లోనైంది. మేము బుడా కొండ మీదున్న హిల్టన్ హొటల్‌లో దిగాం. దాని చుట్టూ అనేక పురాతన వారసత్వ కట్టడాలు ఉన్నాయి. తొలిరోజు ఉదయాన్నే లోకల్ టూర్ కోసం క్యాబ్ బుక్ చేసుకున్నాం.**





లోకల్ గైడ్‌గా కూడా ఉపయోగపడే డ్రైవర్ కావాలని ముందే చెప్పాం. మేం వెళ్లే సరికి.. నలుపురంగు టొయోటా కారుతో ఆండ్రూ సిద్ధంగా ఉన్నాడు. ముందుగా, పక్కనే ఉన్న కొన్ని ప్రదేశాలు చూశాం.

**ప్రాచీన చర్చి**

మా హొటల్‌కు అనుకుని మత్థేయస్ చర్చి ఉన్నది. క్రీ.శ 1015లో హంగరీ రాజు సెయింట్ స్టీఫెన్ దీన్ని నిర్మించాడట. అనేక యుద్ధాలు, దాడులలో ధ్వంసమైపోవడంతో, 19వ శతాబ్దం చివరన పునర్నిర్మించారు. పక్కనే ఉన్న మరో చారిత్రక కట్టడం.. ఫిషర్మెన్స్ బాస్టియన్. 1700లలో నిర్మించిన ఒక కోటలోని భాగమే ఈ నిర్మాణం. బుడాపెస్ట్‌కు వెళ్లే ప్రతి టూరిస్ట్ ఈ కట్టడాన్ని తప్పక దర్శించాలి. డాన్యూబ్ నదికి సమాంతరంగా 140 మీటర్ల ప్రాకారం ఉంది. దానికి ఉన్న కిటికీల గుండా నగరం మొత్తం దర్శనమిస్తుంది. అక్కడే చాలాసేపు గడిపి, తదుపరి మజిలీకి బయలుదేరాం.



**వేడినీటి బుగ్గలు**

హంగరీకి సముద్ర తీరం లేకపోవచ్చు. కానీ ఈ దేశానికి విలువైన నీటి సంపద ఉన్నది. దేశమంతా విస్తరించి ఉన్న 1300 వేడి నీటి బుగ్గల్లో (హాట్ స్ప్రింగ్స్) 120 వరకూ ఒక్క బుడాపెస్ట్‌లోనే ఉన్నాయి. ఈ హాట్ స్ప్రింగ్స్‌లో ఔషధ గుణాలున్న ఖనిజాలు కరిగి ఉంటాయి. అందుకే, వందల ఏళ్ల క్రితమే ఇక్కడ అనేక స్నానశాలలు వెలిశాయి. బుడాపెస్ట్‌కు వచ్చే టూరిస్టులు ఆ వెచ్చని నీటిలో సేదతీరుతారు. మా క్యాబ్ డ్రైవర్ మమ్మల్ని 1918లో నిర్మించిన గిల్లెర్ట్ థర్మల్ బాత్‌కు తీసుకువెళ్లాడు. మేం స్నానం చేయలేదు కానీ.. ఆ పరిసరాలు చూసి, ఫొటోలు తీసుకుని వచ్చేశాం.

డాన్యూబ్ నది మీద 1840లలో కట్టిన మొదటి వంతెన చెయిన్ బ్రిడ్జ్. బుడా, పెస్ట్ నగరాలను తొలిసారిగా కలిపిన వారధి ఇదే. ఈ నగరంలో ఎత్తయిన భవంతులేవీ కనపడవు. నగరంలో అత్యంత ఎత్తయిన కట్టడాలు రెండే రెండు. ఒకటి సెయింట్ స్టీఫెన్స్ బాసిలికా, మరొకటి హంగరీ పార్లమెంటు భవనం. రెండూ కూడా 96 మీటర్ల ఎత్తే ఉంటాయి. హంగరీ దేశం క్రీ.శ. 896లో ఉనికిలోకి వచ్చింది. కాబట్టే ఆ రెండు భవంతులూ 96 మీటర్లు ఉంటాయని అంటారు. మేం బుడాపెస్ట్ వెళ్లింది జనవరి నెలలో. కానీ ఈ నగరాన్ని చూడటానికి మంచి సమయం.. మే నెల నుంచి అక్టోబర్ వరకు. మిగతా నెలల్లో వాతావరణం మరీ చల్లగా ఉంటుంది. బుడాపెస్ట్ ప్రజా రవాణా వ్యవస్థ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 1866లో మొదలైన ట్రామ్ సర్వీసు నేటికీ విజయవంతంగా నడుస్తున్నది. 1896లో బుడాపెస్ట్‌లో మొదలైన మెట్రో రైలు యూరప్ ఖండంలోనే అత్యంత పురాతనమైనది. ఈ మెట్రోను యునెస్కో హెరిటేజ్ సైట్‌గా గుర్తించారు. సిటీ బస్సులకైతే కొదవే లేదు. చార్జీలూ చవకే. బుడాపెస్ట్‌లో మరో ఆకర్షణ రూయిన్ బార్లు. రెండో ప్రపంచ యుద్ధం, తర్వాతి పరిణామాల్లో బుడాపెస్ట్‌లో కొన్ని భవంతులు శిథిలం అయ్యాయి. ఆ పాడుబడ్డ భవనాలనే ప్రత్యేక థీమ్ బార్లుగా మార్చారు. ఇవి ప్రతి రాత్రీ సందర్శకులతో కిక్కిరిసిపోతాయి.

**పాదరక్షలు.. రక్తపు మరకలు**

మర్నాడు ఉదయం క్యాబ్‌లో కూర్చునేసరికి సన్నగా ముసురు మొదలైంది. మూడు అంచెల దుస్తులు ధరించినా చలి వణికిస్తూనే ఉంది. మా డ్రైవర్ చెయిన్ బ్రిడ్జి దాటి డాన్యూబ్ నది అంచున ఉన్న రోడ్డు పక్కన ఆపాడు. రెండు గొడుగులు ఇచ్చి ఇక నడవమన్నాడు. మాకేమో చలికి వేళ్లు వంకర్లు పోతున్నాయి. కొద్ది దూరం నడిచాక.. జనం గుమికూడి ఉన్నచోట ఆగమన్నాడు. అక్కడ నేల మీద చెల్లాచెదురుగా కొన్ని బూట్లు పడున్నాయి. దగ్గరికి పోయిచూస్తే కానీ నిజం బూట్లు కావని తెలియలేదు. అవి ఇనుముతో చేసిన బూట్ల బొమ్మలు. రెండో ప్రపంచ యుద్ధంలో డాన్యూబ్ నది ఒడ్డున ఊచకోతకు గురైన యూదుల స్మారకార్థం.. హంగరీకి చెందిన కాన్ తోగే అనే సినిమా దర్శకుడు గ్యులా పార్ అనే శిల్పి కలిసి సృష్టించిన 'ద షూస్ ఆన్ ద డాన్యూబ్ బ్యాంక్' అది. వందలాది యూదులను ఆ నది ఒడ్డున నిలబెట్టి నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపే ముందు.. ఆ పాదరక్షల్ని ఎవరికైనా అమ్ముకోవచ్చు అనే ఉద్దేశంతో అక్కడ వాటిని విడిపించిందట హంతక ముఠా. ఆ చీకటి రాత్రి నాజీల తూటాలకు నేలకొరిగిన యూదులను తలచుకుంటూ, ఆ బూట్లలో పుష్పాలుంచి భారమైన హృదయంతో



**అక్కడి నుంచి కదిలాం.**

అక్కడికి కూతవేటు దూరంలోనే.. హంగేరియన్ పార్లమెంటు భవనం ఠీవిగా దర్శనమిచ్చింది. 1902లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవంతి యూరప్ ఖండంలోనే అతి పెద్ద పార్లమెంటు భవనం కూడా. భవంతి ఆవరణలో 88 మంది హంగేరియన్ పాలకులు, రాజులు, మిలిటరీ కమాండర్ల విగ్రహాలు పెట్టారు. అందులో కొన్నిటి పేర్లు చదువుతూ ముందుకు సాగాం. అక్కడినుంచి నగరంలోని ప్రధాన షాపింగ్ ప్రాంతం వాసీ స్ట్రీట్‌కు తీసుకెళ్లాడు మా క్యాబ్ డ్రైవర్. అక్కడే కొంత షాపింగ్ చేసి, మధ్యాహ్న భోజనం కూడా చేశాం.

**హీరోస్ స్కేర్**

రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ పక్షాన నిలిచిన హంగేరియన్ పాలకులు సుమారు ఆరు లక్షల యూదులను ఊచకోత కోశారని చెప్పుకొచ్చాడు మా డ్రైవర్. యుద్ధం ముగిశాక రష్యా అధీనంలోకి వెళ్లింది హంగరీ. అప్పుడు, ఇంకోరకం హత్యాకాండ మొదలైంది. స్టాలిన్ నాయకత్వంలోని రష్యా కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాలు మరోరెండు లక్షల మంది హంగేరియన్ల ఉసురు తీశాయి. సుమారు నాలుగు దశాబ్దాల కమ్యూనిస్ట్ పాలన తరువాత.. 1980లో జరిగిన తిరుగుబాటు కారణంగా క్యాపిటలిస్ట్ ప్రభుత్వం వచ్చిందని వివరించాడు. ఆరోజు కూడా ఆకాశం మేఘావృతమైంది. అప్పుడప్పుడూ చినుకులు రాలుతున్నాయి. మాటల్లోనే బుడాపెస్ట్ నడిబొడ్డున ఉన్న హీరోస్ స్క్వేర్ చేరుకున్నాం. 1896లో హంగరీ సహస్రాబ్ది సందర్భంగా ఇక్కడే ఓ స్మారక చిహ్నం నిర్మించారు. 1932లో దీనికి హీరోస్ స్క్వేర్‌గా నామకరణం చేశారు. నలుదిక్కులా అందమైన భవంతులతో, స్క్వేర్ మధ్యలో ఒక భారీ స్తూపంతో ఆకట్టుకునేలా ఉందీ ప్రదేశం. బుడాపెస్ట్‌లో చివరి రోజు సాయంత్రం మిత్రులమంతా డాన్యూబ్ నది ఒడ్డున కూర్చున్నాం. ప్రపంచంలోనే అత్యధికంగా.. పది దేశాల గుండా ప్రవహించే మహానదిలో నిర్మలంగా పారుతున్న ఆ నీటికేసి చూస్తే.. ఇజాల మత్తులో పడి మూర? పుమానవులు ఈ నదిలో ఎంత నెత్తురు పారించారో కదా అనిపించింది. మనసు చివుక్కుమంది.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !







సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**శామీర్‌పేట్ లేక్..** హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హొటళ్లు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

**డిండి..** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ..** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి..** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు.. 'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4 గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకుర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చెర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..** నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

**సిటీ చుట్టూ థీమ్‌లు..** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**బ్బురపరిచే పార్కులు..** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.